నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | జనవరి 04, 2025 www.navatelangana.com



చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించడమే లక్ష్యం

ఆరునెలల్లో గోదావరి జలాలతో రెండు పంటలకు సాగు నీరు

ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే ఏకైక లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎత్తిపోతల పనులను వేగవంతం చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లోగా ఎగువ ప్రాంతాల్లోని గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రూ.104 కోట్లతో మల్లన్నగండి రిజర్వాయర్ పై మూడు లిఫ్ట్ లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఇటీవల చర్యలు చేపట్టిందని ఇందులో మూడు లిఫ్ట్ లను ఏర్పాటు చేసి 6600 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించడంతో పాటు, చెరువులను నింపేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్-2 పనులను ప్రారంభించి హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని గుండ్లసాగరం, సోడషపల్లి తదితర గ్రామాలకు సాగు నీరందిస్తున్నామని, వారం రోజుల్లోనే లిఫ్ట్-1, లిఫ్ట్ -3 పైప్ లైన్, పంప్ హౌస్ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈలిఫ్టుల ద్వారా చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, మల్కాపూర్, నష్కల్, వంగాలపల్లి ధర్మసాగర్ మండలంలోని పీచర, వేలేరు, మద్దెలగూడెం, మల్లికుదుర్ల గ్రామాల రైతాంగానికి రెండు పంటలకు సాగునీరందుతుందని స్పష్టం చేశారు. ఈసమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఈఈలు ప్రవీణ్, సీతారాం, డీఈలు శ్రీకాంత్, కష్ణప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఏజన్సీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ నిరంతర కృషి



నవతెలంగాణ- నెక్కొండ

విద్యారంగంలోని ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ సంఘం నిరంతరం కృషి చేస్తుందని ఆసంఘం మండల అధ్యక్షులు మాలోతు ప్రతాప్ సింగ్, ప్రధాన కార్యదర్శి కర్ర యాకుబ్‌రెడ్డిలు అన్నారు. నెక్కొండలో శుక్రవారం ఎంఈఓ రత్నమాల, నోడల్ అధికారి రవికుమార్, ఉన్నత పాఠశాల హెచ్ఎం రంగారావు, గుండ్రపల్లి హెచ్ఎం శ్రీధర్ రెడ్డి తదితరులతో కలిసి పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర సీనియర్ నాయకులు జి.శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.రవీంద్రనాథ్, సునీల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.రవి, శ్రీనాథ్, కార్యదర్శులు ప్రవీణ్, విజయభాస్కర్, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు డి.సుకన్య, జిల్లా కార్యదర్శి యాకు, మండల అసోసియేట్ అధ్యక్షులు ఐలయ్య, భిక్షపతి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీదేవి, ఉపాధ్యక్షులు ఈర్య నాయక్, రామకృష్ణ, కార్యదర్శి రామకృష్ణ, మహిళా కార్యదర్శి అనిత, ఉపాధ్యాయులు రామ్మోహన్ తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో 'నవతెలంగాణ' ప్రత్యేకత



నవతెలంగాణ-నెక్కొండ

ప్రజా సమస్యలను ఎత్తి చూపి పరిష్కరించడంలో నవతెలంగాణ ప్రత్యేకత చాటుతుందని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ రావుల హరీష్ రెడ్డి అన్నారు. నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నెక్కొండ మార్కెట్‌లో శుక్రవారం నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, నాయకులతో కలిసి వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నవతెలంగాణ పనిచేస్తున్నదని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, మహ్మద్ షబ్బీర్, మహ్మద్ అన్వర్, పోలిశెట్టి భానుప్రకాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్, కక్కెర్ల నాగయ్య, మహ్మద్ అఫ్జల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఎస్ఐ మహేందర్ నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పోలీస్ సిబ్బందితో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ప్రముఖ యాత్ర స్థలం అన్నారం షరీఫ్ దర్గా వద్ద ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగ రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడుగు భిక్షపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఈరగాని అఖిల్ అశ్విని, గాడిపెల్లి రాజబాబు, రెబెల్లి దయాకర్, సీనియర్ నాయకులు, మోటపోతుల సారంగాపాణి, ఈరగాని సాంబయ్య, మోటపోతుల సుదర్శన్, నాయకులు, రవీందర్, బోలె, మహబూబ్ అలీ, రహమత్, బాబుతదితరులు పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు పనులను త్వరంగా ప్రారంభించాలి: మేయర్

నవతెలంగాణ-వరంగల్



ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దేశాయి పేటలో బల్దియా నిర్వహిస్తున్న ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్‌ను శుక్రవారం మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి శుద్ధీకరణ తీరును, నీటి నాణ్యతను పరిశీలించారు. ఈసందర్భంగా ఫిల్టర్ బెడ్‌లో కలియ తిరిగిన మేయర్ నీరు శుభ్రం చేసే క్రమాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్‌లో మరమ్మత్తు పనులు చేపట్టుటకు గాను చేపట్టా ల్సి ఉందని కోటి రూపాయలు మంజూరు చేసిన టెండర్ ప ప్రక్రియను వేగవంతం గా పూర్తి చేసి వెంటనే పనులను ప్రారంభించాలని, వేసవి మొదలుకాక ముందు పనులను పూర్తి చేసి నగర ప్రజలకు స్వచ్ఛమైన నీరందించాలని మేయర్ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, డీఈ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా లోకానికే సావిత్రీబాయి పూలే ఆదర్శం..





- **వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

నవతెలంగాణ-వరంగల్

మహిళా లోకానికే సావిత్రీబాయి పూలే ఆదర్శమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు.సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందన్నారు. సావిత్రి బాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జయంతిని పురస్కరించుకుని ప్రతిఏటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యా రని గుర్తు చేశారు. ఈసందర్భంగా జిలాలోని ఉత్తమ ఉపాధ్యాయురాళ్లను కలెక్టర్ సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా బీసీ, ఎస్సీ, గిరిజన సంక్షేమ అధికారులు పుష్పలత, భాగ్యలక్ష్మి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధిలో పాత్రికేయుల సహకారం అవసరం

జిల్లా సమగ్రాభివృద్ధిలో పాత్రికేయుల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరిం చుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉద్యోగులు, పాత్రికేయులు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో ముఖాముఖి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ నిర్దేశకాల ప్రకారం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధుల విజన్ మేరకు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్నదని వివరించారు. తాము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. పాత్రికే యులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నారని, జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని ఈసందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి.అయుబ్‌అలీ, అదనపు పీఆర్ ఓ.ప్రేమలత, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శనీయం..

- **ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల**

నవతెలంగాణ-కాశిబుగ్గ



సమాజంలో మహిళ విద్యాభివృద్ధికి పాటుపడిన సావిత్రి బాయి పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. గురువారం ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు అప్పాజీ వాణి అధ్యక్షతన మల్లు స్వరాజ్యంనగర్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ప్రపంచంలోనే గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను అందరూ చదవాలని కోరారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా టీచర్స్ డే గా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఐద్వా కరీమాబాద్ ఏరియా కార్యదర్శి దివ్య, సమీనా జిల్లా ఉపాధ్యక్షులు టి.భవాని, ఎండి జుబేదా, సరిత, బేగం సీఐటీయూ నాయకులు ప్రభాకర్, ఎండీ. అలిమ్, సాంబయ్య సాజియా, మంజుల, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను మల్లు స్వరాజ్యం నగర్ గుడిసె వాసుల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ మహిళ సాధికారత కోసం స్త్రీలపై జరుగుతున్న దోపిడి పీడనకు వ్యతిరేకంగా సావిత్రిబాయి స్ఫూర్తితో మహిళా విముక్తి పోరాటంలో మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మల్లు స్వరాజ్యం నగర్ అభివృద్ధి కమిటీ నాయకులు శ్యామ్, ఇస్మాయిల్, రతన్ గౌడ్, జుబేదా, జహిద, సూరయ్య, సమ్మక్క, స్వరూప, సదానందం, మురళి, కిరణ్, మల్లేశం, దివ్య, రవీందర్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వసంతపూర్‌లో..

ఖిలా వరంగల్ మండలం వసంతాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు ఇందిరా, రమాదేవిలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జక్కుల సుభాష్, మోహన్‌రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు పోరాడాలి

నవతెలంగాణ-నర్సంపేట



నాగరిక సమాజానికి అక్షర దివిటిగా నిలిచిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకై పోరాడాలని ఐద్వా పట్టణ అధ్యక్షకార్యదర్శి ఎండీ.ఫరిదా, బిట్ర స్వప్నలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో సావిత్రి బాయి పూలే 194వ జయంతిని నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు మనువాదం మెజారిటీ ప్రజలకు చదువులు నిషేధించిందని వేల ఏండ్ల వెనుకబాటు తనానికి కారణమైన నిరక్షరాస్యతను రూపుమార్చడానికి ఆడపిల్లలకు చదువులు అవశ్యకతను సావిత్రిబాయి పూలే తెలియజెప్పిందన్నారు. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి చదువులను బోధించారని తెలిపారు. ఆమె ఆశయ సాధనకై మహిళలు పోరాడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐద్వా పట్టణ కోశాధికారి వజ్జంతి, విజయ, నాయకురాలు ఉదయగిరి, నాగమణి, జెట్టి విజయలక్ష్మి, ఇప్ప సమత, నకినబోయిన శిరీష, పంబి జ్యోతి, ఈసంపెల్లి సాధన, సత్తెమ్మ, దేశి కోమల, బుద్ద మణి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో..

మహిళా చైతన్య హక్కుల పోరాటాలకు దిక్సూచి సావిత్రిబాయి పూలే అని ఏఐఎఫ్‌డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏఐఎఫ్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా రాగసుధా మాట్లాడుతూ వివక్షత లేని సమాజం కోసం సావిత్రిబాయి పూలే ఉద్యమాలు చేపట్టారన్నారు. భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే అసమానతలపై నాటి రాచరికపు పోకడలపై తిరుగులేని పోరాటాలను చేపట్టారన్నారు. ఆమె ఆశయాలకై మహిళలు పోరాటాలలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో చొప్పరి పద్మ హరిత, అనిత, బిందు, పద్మ, ప్రియాంక, అరుణ, మైరుప, పుష్ప, విజయ, లక్ష్మీ, భవాని, సాంబ, లావణ్య, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్క రించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన గోడపత్రులు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శుక్రవారం తన చాంబర్ లో ఆవిష్కరించారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు పాటించేలా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రవాణా శాఖాధికారి లక్ష్మీ, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగం రద్దుకు మనువాదుల కుట్రలు

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

మహిళా ఉపాధ్యాయుల సన్మానం

నవతెలంగాణ-నర్సంపేట



సామ్యవాద, లౌకిక, ప్రజా స్వామ్య, గణతంత్ర రాజ్యాంగా రూపొందించిన భారత రాజ్యాం గాన్ని మనువాదులు రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమార స్వామి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. శుక్రవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని నిర్వహించారు. తొతుత అంబేద్కర్ విగ్రహానికి తదుపరి సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. బీసీ హక్కుల సాధన మండల సమితి కార్యదర్శి అడ్లకట్ల యువరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బ్రాహ్మణీయ మనువాద రాజ్యాంగం బీసీల వృత్తులకు కులాల పేర్లు ప్రకటించి భూమి, చదువు, ఉద్యోగాలు, వ్యాపారం నుంచి దూరం చేశారన్నారు. దళితులను అంటరాని వారిగా చిత్రీకరించారని తెలిపారు. నాడు అగ్రవర్ణ వ్యవస్థను ఎదుర్కొవడానికి మహాత్మ జ్యోతిరామ్ పూలే అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. మహిళలకు చదువులను నిషేధించిన నాటి కాలంలో తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువులు చెప్పారన్నారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రబాయి పూలే అనేక మందికి చదువులు చెప్పి చైతన్యాన్ని నింపి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులజన గణన చేసిన తర్వాత కూడా బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్‌లను కల్పించడానికి సిద్ద పడడం లేదన్నారు. రాబోయే రోజుల్లో బీసీలంతా ఏకమై అగ్రకుల పార్టీలను ఓడించి రాజ్యాంగాన్ని చేజిక్కించుకోవడమే సావిత్రిబాయి పూలేకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈకార్యక్రమంలో కంబాల వెంకన్న, ఇల్లందుల సాంబయ్య, బల్ల సందీప్,అరుణ, శ్రీలత, పత్మ, స్వప్న, కవిత, బట్టు సాంబయ్య చీకటి ప్రకాష్, కోల లింగయ్య, పొన్నాల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీని ఆవిష్కరించిన డీఈవో

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) డైరీ-2025ని శుక్రవారం వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అధ్యాపకదర్శిని వరంగల్ ఎంఈఓ సుజన్ తేజ్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూటీఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ నాయకులు డీఈవో జ్ఞానేశ్వర్‌కు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సృజన్‌ప్రసాదరావు, మేకల సదాశివరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్, జిల్లా కోశాధికారి ఎస్ఎ రావూఫ్ జిల్లా కార్యదర్శులు బి. వెంకటేశ్వరరావు, ఎన్.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, జి.విజయ్ కె.రవీందర్, టి.కుమార్ జిల్లా కమిటీ సభ్యులు కుమారస్వామి, సత్యనారాయణ, మహేశ్వర్ నాయక్, అర్జున్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

ఎంపీడీవో శంకర్ నాయక్



నవతెలంగాణ-పర్వతగిరి

నిరుపేద ప్రజలను అర్హులుగా గుర్తించి ఆవాసాలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీ డీవో శంకర్‌నాయక్ సూచి ంచారు. మండలంలోని చింత "నెక్కొండలో జరుగుతున్న సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడారు. ఈసర్వేలో ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శి మామిడి సరిత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పర్యాయపదం సావిత్రిబాయి పూలే

రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మహిళా సాధికారతకు పర్యాయపదం సావిత్రీ బాయిపూలే అని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని మంత్రి వారి నివాసంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళల పై తీవ్ర అణచివేత, వివక్ష కొనసాగుతున్న ఆ కాలంలోనే మహిళలకు విద్య కోసం, స్త్రీజాతి విముక్తి కోసం పోరాడి ధీరవనితగా సావిత్రిబాయిపూలే ఖ్యాతిగడించారన్నారు. అనాథ పిల్లలు, స్త్రీలకు శరణాలయాలు, ఆశ్రమాలు నెలకొల్పడంతో పాటు సాంఘికదురాచారాల నిర్మూలనకు, సమాజ ఉద్ధరణకు తన జీవితాన్ని అర్పించిన త్యాగశీలిగా ఈ ప్రపంచం గుండెల్లో పెట్టుకుంటుందన్నారు.

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి : టెస్కాబ్ చైర్మన్ మార్నేని



నవతెలంగాణ నయీంనగర్

ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి రైతులు, ప్రజలకు సేవలందించినపుడే బ్యాంకు పురోభివృద్ధి సాధిస్తుందని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన డిసిసిబి బ్యాంక్ పాలకవర్గ సమావేశంలో ఆర్థిక లావాదేవీలు, టర్నోవర్స్, బ్యాంక్ పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై,డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ , నాబార్డ్ సర్క్యులర్ల అమలు పై,రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ డిసిసిబి డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని చైర్మన్ , డైరెక్టర్లు సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ డిసిసిబి బ్యాంక్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈసమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, వైస్ చైర్మన్ వేంకటేశ్వర రెడ్డి,డైరెక్టర్లు రమేష్,రంజిత్,హరి ప్రసాద్,రమేష్,ఉపేందర్ రెడ్డి,రాజశ్వర్‌రెడ్డి,మురళీధర్‌రావు, గోపాల్‌రావు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయస్ఫూర్తిని కొనసాగిద్దాం



















సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-నయీంనగర్

సామజిక రాజకీయ ఆర్థిక అసమానతలకు విరుగుడు విద్య మాత్రమే నని, సావిత్రిబాయి పూలే ఆశాల స్ఫూర్తిని కొనసాగిద్దామనిసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో శుక్రవారం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి పూలే చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ 'శూద్రులు, అస్పృశ్యులు చదివితే నాలుకలు కోయాలి, పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి' అనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. మనువాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనిత అని కొనియాడారు. శూద్రులు విద్య నేర్చుకోవడం సహజమైన హక్కని, అందరూ చదవాలి అందరూ అసమానతలు లేకుండా బతకాలని పరితపించిన స్ఫూర్తిప్రదాత అని అన్నారు. సావిత్రిబాయి పూలే గొప్ప ఉద్యమకారిణి, రచయిత్రి, మంచివక్త, కులంపై కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి అన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారని కులం, పురుషాధిక్య, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక మహిళ ఉద్యమకారిణి అని, బ్రాహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్న ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో ఆమె పీడితుల పక్షాల అగ్రగామిగా నిలిచారని అన్నారు.

1852లో మహిళా సేవ మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారని, వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారని, అనాథ బాలలు, శూద్ర బాలికలందరూ తన బిడ్డలని అక్కున చేర్చుకున్న మహనీయురాలన్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు చేపట్టారని, భారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని తాపత్రయపడ్డారని అన్నారు. కానీ నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయి అని, విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం గా జరపడం హర్షనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, రాగుల రమేష్, గొడుగు వెంకట్, కే.లింగయ్య, నాయకులు టి.సీతారాం, మంద సంపత్, ఎం.రమాదేవి, డి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీలో...

సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ పర్వదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడం శుభసూచకమన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్‌క్రాస్ చైర్మన్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లాపాలకవర్గ సభ్యులు డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పొటపెల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ హెచ్.సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ , రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో, సావిత్రి భాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్, అంబాల సుమన్, శనిగరం వెంకటేష్, అంబాల ప్రశాంత్, జంగం రాజు, హింగే రమేష్, గోడిశాల ప్రదీప్‌గౌడ్, బొల్లెపూగు రమేష్, అంబాల జగన్, ఎలకంటి మల్లచారి, గూడెల్లి రవి, రేణుకుంట్ల సాంబయ్య, మాటూరి కిషన్, గోడిశాల రాజ్ కుమార్, గడ్డం రాకేష్,ఎర్రోళ్ల రాజు, అంబాల మమత, పంగ ఎలీషా, సుమలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఎం జె పి ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. రవీందర్, వైస్ ప్రిన్సిపల్ మంగ ,డిప్యూటీ వార్డేన్ సరితా భాయి ,ఇతర మహిళా ఉపాధ్యాయునిలు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినీలను శాలువాతో ఘనంగాసత్కరించారు. మహిళాఉపాధ్యాయులు రేణుక, సుమలత, శ్రీవాణి, దీప, శిరీష, స్రవంతి, మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

చదువుల తల్లికి నిజమైన సత్కారం

హనుమకొండ చౌరస్తా : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి, అట్టడుగు వర్గాల పక్షపాతిగా నిలిచిన రేవంత్ ఆశయాలు అనిర్వచనీయమని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని పూలే ప్రాంగణంలో పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి 194జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్‌ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందామల్లయ్య, ఆచార్య సురేష్‌లాల్, ఆచార్య వెంకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ దడబోయిన శ్రీకాంత్, బొనగాని యాదగిరి గౌడ్, డాక్టర్ వంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేయూలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర సావిత్రి బాయి పూలే విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జీవితాన్ని అర్పించిన తొలి మహిళా సావిత్రి బాయి పులే

భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే నేటి తరం విద్యావంతులకు, పిల్లలకు ఎంతైనా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిఅన్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయ ఆవరణలోని కేయూ ఎస్‌డిఎల్‌సిలో సావిత్రి బా పూలే 194వ జయంతి పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఈవీ.శ్రీనివాస్ రావు,కే యు వైస్ ఛాన్సలర్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి, మరుపాటి వంశి రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్‌యాదవ్, కేయూ ఈసీ మెంబర్ చిర్ర రాజు తదితరులు ఉన్నారు.

జిల్లా గ్రంథాలయంలో ....

సావిత్రీబాయి పూలే194వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కందుల సజన్ కాంత్, గ్రేడ్ఎ కరుణకుమారి, గ్రేడ్ మాల్సుర్, కుమారస్వామి, గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది గ్రంథపాలకులు తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మహిళా సాధికారత కోసం, సమానత్వం కోసం పోరాడిన తొలి తరం ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని వంగపహాడ్ హై స్కూల్ హెడ్మాస్టర్ సుజాత అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తులు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుజాత , ఉపాధ్యాయులు స్వరూప,శ్రీలత, అరుణకుమారి,రాణి, మాలతీదేవి, శ్రీదేవి, అంజనీదేవి, మహమద్‌బానులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, కన్వీనర్ దోమకుమార్, పోలం అనిల్‌రెడ్డి, మార్త రవీందర్, నలుబోల రవీందర్, తిట్టే కుమారస్వామి, ఇంజపురి రాములు, గండు అశోక్, సుగుణాకర్, సూర్యనారాయణ చంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ అధ్వర్యంలో...

ఎన్జీవోస్‌కాలనీ : భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగిస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం జిల్లా కార్యదర్శి మంద సంపత్‌అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాంనగర్ జిల్లా కార్యాలయంలో, కాజీపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్లు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ ఆనాటి అనాగరిక సనాతన సమాజంలో శూద్రులు, అస్పృశ్యులు, చదివితే నాలుకలు కోయాలి అని పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి అనే ఆటవిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతమూర్తి సావిత్రి బాయిపూలే అని అన్నారు. మనువాదుల షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనిత అని కొనియాడారు. శూద్రులు విద్య నేర్చుకోవడం సహజమైన హక్కని, అందరూ చదవాలి, అందరూ అసమానతలు లేకుండా బతకాలని పరితపించిన స్ఫూర్తిప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు రాజేందర్, ముడుసు నారాయణ, కెవిపిఎస్ జిల్లా మహిళా నాయకులు సుకర్ష, సుభద్ర, విజయ,ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, సునీత, అనిత, విద్యావతి, బాసిత్, రమేష్‌బాబు, జ్యోతిలక్ష్మి, సునీత, విజయశ్రీ, జయశ్రీ, ప్రసూన పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన సమాజానికి అక్షరాలు నేర్పిన సావిత్రిబాయి పూలే

అణగారిన సమాజానికి అక్షరాలు నేర్పించిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య అన్నారు. సావిత్రి బాయి పూలే 194వ జయంతిని కాజీపేటలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం అశోక్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. అగ్రికల్చర్ ఏఈఓలు పి.రజిత, డి.సంధ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ చదువు విలువ తెలుసుకున్న ఆమె తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో మొదట విద్యను నేర్చుకొని, మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటు చేసి స్త్రీలకు విద్యను నేర్పించి వారి హక్కుల కోసం ఉద్యమించారు. అనేక అవమానాలు, వెలివేతలు, ఛీత్కారాలు ఎదురైన ఏనాడూ బెదరకుండా తన లక్ష్యసాధన కోసం తీవ్రంగా కృషి చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల రమేష్, కే సురేష్, వహీదా రహమాని, సోనీ, కమలా, నగేష్, నరసయ్య, ప్రసన్న, పాల్గొన్నారు.

వరంగల్ ఎన్ఐటీలో...

ఎన్ఐటిలో సావిత్రిబాయి పూలే జన్మదిన సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాదర్ సుబుధి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీన్స్, అధికారులు, రామ్‌చందర్, కుమారస్వామి, సాంబయ్య, బొట్టు శ్రీను, భాస్కర్, రాజు, కరుణాకర్, మల్లేశం పెద్ద ఎత్తున ఉద్యోగులు, విద్యార్థులు నివాళులు అర్పించారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

కాజీపేట పట్టణం ఫాతిమాలోని ఫాదర్ కొలంబో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ తరఫున భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అధ్యక్షతన శుక్రవారం సెమినార్ నిర్వహించారు. సెమినార్ కి ముఖ్యఅతిథిగా హాజరైన వాయిస్ ఆఫ్ టీచర్ తెలంగాణ పత్రిక సంపాదకురాలు విద్యాదేవి మాట్లాడుతూ భారతదేశంలో అగ్రవర్ణ వ్యవస్థ ఆధిపత్యం వహిస్తున్న సమయంలో జ్యోతిబాపూలే చదువు నేర్చుకుని తన భార్య సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పి ఇంటి నుండే సమాజ మార్పును మొదలుపెట్టారని కొనియాడారు. నేటితరం యువత విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని అసమాన సమాజంలో సామాజిక విప్లవం సాధించవలసిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కల్యాణ్ ,కార్యదర్శి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్, రాకేష్, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని బహుజన వాది పెరుమండ్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో పెరుమాండ్ల శ్రీనివాస్, పాండవుల ప్రవీణ్ కుమార్, భాష బోయిన సాగర్ ఆధ్వర్యంలో మొట్టమొదటి జాతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జ్యోతిరావు పూలే దంపతుల చిత్రపటానికి పూల మాలలు వేసి పండ్లు స్వీట్లు పంపిణీ చేసి ఆమె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలకోటి మహేందర్, మాదాసి సురేష్, హర్షం రాజ్ కుమార్, మిరియాల కుమార్, తనుగుల ప్రభాకర్, బోట్ల సునీల్ కుమార్, వంగాల బుచ్చిరెడ్డి, వంగర సదానందం, పెరుమాండ్ల కోర్నల్, నాగేంద్రబాబు, అన్న రాములు , సముద్రాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీకి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీఓస్



నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ హన్మకొండ జిల్లా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలోని ఉద్యోగులందరూ హనుమకొండ జిల్లా అభివద్ధికి ,సంక్షేమానికి కషి చేయాలని జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు,శ్యాంసుందర్, కేంద్ర సంఘ నేతలురాము నాయక్,లక్ష్మీ ప్రసాద్, జిల్లా నేతలు రాజేష్ ఖన్నా, మెహబూబ్, పద్మ, సుధాకర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి జంగా పరామర్శ



నవతెలంగాణ-ఐనవోలు

మండలం లక్ష్మీపురంకు చెందిన రాజారపు మల్లయ్య ఇటీవల మతి చెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్, మెట్టు గుట్ట చైర్మన్ రఘు చందర్, రాయపురం సాంబయ్య, సాయిరెడ్డి, మౌనిక దేవేందర్ రెడ్డి, బరిగేల భాస్కర్ కొత్తూరి సునీల్, యకరా సాంబయ్య, గ్యాదేర భాస్కర్, రహీంపాషా, కుస చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ఎన్నిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం యూనియన్ ఎన్నికలు శుక్రవారం హనుమకొండలో గ్రంథాలయంలో డిప్యూటీ లైబ్రేరియన్ కరుణ కుమారి అధ్యక్షతన జరిగాయి. టిఎన్‌జిఓ కోశాధికారి రాజేష్ ఎలక్షన్ అధికారిగా వ్యవహరించగా ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా అధ్యక్షులుగా సిహెచ్.మలుసూర్, ప్రధాన కార్యదర్శిగా సుతారి నిఖిల్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. తదుపరి ఉమ్మడి జిల్లా కమిటీలో ఉపాధ్యక్షులుగా పద్మారావు, చంద్రమౌళి, సహాయ కార్యదర్శిగా సమ్మక్క, కోశాధికారిగా సత్య ప్రకాష్, ప్రచార కార్యదర్శిగా కొండయ్య, ఈసీ మెంబర్లుగా చిన్నబాబు, అనిత, కృష్ణ, లక్ష్మీనారాయణ, ఈశ్వర్, ప్రదీప్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పార్ట్ టైం ఉద్యోగులు పాల్గొన్నారు.

అనాథలకు విద్యార్థుల ఆపన్న హస్తం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అనాధలకు, వికలాంగులకు, వృద్ధులకు అండగా ఉండాలనే ఆలోచనతో హనుమకొండ కేయుసి రోడ్డులోని ఏకశిల హైస్కూల్ విద్యార్థులు వడ్డేపల్లి సహృదయ అనాథ వృద్ధాశ్రమానికి తాము స్వయంగా సేకరించిన బియ్యం, పప్పు లు, చిరు ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, బట్టలు, కిరాణా సరుకులు వంటివి అందజేసి మరొకసారి తమ మానవత్వాన్ని చాటారు. వద్ధాశ్రమం నిర్వాహకురాలు యాకూబి సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థిని విద్యార్థులకు యాజమాన్యానికి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పిల్లలు చేపట్టిన ఈ కార్యాన్ని అభినందించారు.

ఈ కా ర్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ బేతి శైలజ రెడ్డి, ఉపా ధ్యాయులు గుర్మీత్ కౌర్, వైశాలి, శ్రీకాంత్, వేణు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూములో..

ఈ నెల 8 వరకు మైన్ డైమండ్ షో



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచంలో అతిపెద్ద జ్యువెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ అతివేగంగా పెరుగుతున్న నమ్మకమైన జువెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబంధించిన మూలమైన సంస్థ హనుమకొండలో శుక్రవారం నక్కలగుట్ట మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లో ప్రత్యేకవజ్రభరణాలను ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సదవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ రాజు, పిట్ట వంశి స్టోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రానికి చెందిన వీణవంక సౌజన్య మృతిచెందగా శీలం మల్లేశం మెమోరియల్ స్పోర్ట్స్‌క్లబ్ రూ.10వేలు ఆర్థిక చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు శీలం అనిల్ కుమార్, తంగళ్ళపల్లి రాజకుమార్, మురహరి వేణు, తేలిక మధు, బెజ్జంకి శ్రీనివాస్‌చారి, ఎడెల్లి సాయికృష్ణారెడ్డి, లోకిని రమేష్, వెంకన్న, కుమార్, అనన్య శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

గుట్కా విక్రేతలపై కేసు నమోదు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గుట్కాలు విక్రయిస్తున్న పాన్‌షాపు యజమానులపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. నద్దునూరి ఎల్లస్వామి కిరాణంషాపు, మహ్మద్ అక్బర్‌ల పాన్‌షాపులో తనిఖీలు నిర్వహించగా గుట్కా, అంబర్ ప్యాకెట్లు, ప్రభుత్వం నిషేధించిన చైనా మంజా దారంను అమ్ముతున్న శనిగారపు అరవింద్, మహమ్మద్ ఇషాక్, మంద శ్రీనాథ్, మహమ్మద్ సల్మాన్‌ల వద్ద నుండి రూ.2.30 లక్షల విలువైన 115 మాంజ బండల్స్‌ని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు.

రాష్ట్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుంది అన్నారు. అందులో భాగంగా రెండు లక్షల రుణమాఫీ ,సన్నాలకు 500 బోనసు, రైతు భరోసా, పంట నష్టపరిహారం, మట్టి పరీక్షలు ,ఇలా అనేక రకాలుగా వ్యవసాయ అభివద్ధికి తోడ్పడుతుంది అన్నారు. జిల్లాలో 200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ చేస్తున్నారు ప్రతి రైతు ఈ పంట వైపు మొగ్గు చూపాలి అన్నారు. జనగామ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ కు అనువైన భూములు ఉన్నాయి అని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నాడు చేపట్టిన ప్రాజెక్టుల కాలువల నిర్మాణంతోనే ఈ ప్రాంతం ప్రస్తుతం సస్యశ్యామలమైంది అన్నారు.

చల్లా ధర్మారెడ్డికి నాయకుల శుభాకాంక్షలు



నవతెలంగాణ-దామెర

నూతన సంవత్సర సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డికి హనుమకొండలోని ఆయన నివాసంలో దామెర మండల బిఆర్ఎస్ నాయకులు శాలువాతో సత్కరించి పూలబొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ జాకీ ర్అలీ, మాజీ ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు దాడి మల్లయ్య, పుల్యాల రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓసీ త్రీ ప్రాజెక్టు లో ప్రమాదం .. ఒకరికి తీవ్రగాయాలు



పరిస్థితి విషమం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఓసి త్రీ లో శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదం జరిగింది. తెల్లవారు జామున పొగమంచు కమ్ముకోవడంతో ఆగి వున్న వాల్వో వాహనం గమనించక మరో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గణపురానికి చెందిన డ్రైవర్ అన్వర్ పాషా క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. బయటికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో గ్యాస్ కట్టర్ సహాయంతో అతన్ని బయటకు తీయగా కాలు నుజ్జు నుజ్జు అయి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. నిరుపేద కుటుంబానికి చెందిన అన్వర్ కు మెరుగైన వైద్యం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లో కాంప్లెక్స్ హెచ్ఎం బాణాల సుధాకర్ ఆధ్వర్యంలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్-2025, డైరీ ని యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షులు సుతారి పాపారావు, ప్రధానోపాధ్యా యులు బాణాలు సుధాకర్ మాట్లాడుతూ వివిధ ప్రభు త్వ శాఖల ఉద్యోగులకు మండలాధికారులకు, విద్యార్థి విద్యార్థులకు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాలసిన డీఏలను ప్రకటించాలని పీఆర్‌సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎండీ అక్బర్ పాషా, జీవన్ లాల్, కోడూరు సమ్మయ్య, పబ్బు వెంకటేశ్వర్లు, గోరుట్ల రాజేష్, జయపాల్ యుటిఎఫ్ నాయకులు యాప హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- ఉపాధ్యాయులు ఉన్నత విద్యను అందించాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు ఉన్నతవిద్యను అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, మహిళల చదువు కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. నేడు దాదాపు 50 శాతంపైగా మహిళలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మగవాళ్ళకంటే ఏమి తక్కువ కాదని నేడు అన్ని రంగాలలో ఎన్నో ఉన్నత స్థానాలలో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు ప్రారంభం నాడే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్ ఇచ్చామని తెలిపారు. 1 నుండి 10 వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలను హాస్టళ్లుగా మార్చాలన్న ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ప్రయివేటు కంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రానున్న రోజుల్లో యంగ్ ఇండియా మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ హాస్టళ్లకు శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మట్టిలో మాణిక్యాలను కలెక్టర్లుగా, ఎస్పీలుగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... నాడు మహిళా విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయిపూలే అన్నారు. మహిళల పట్ల వివక్షత ఉన్న రోజుల్లో విద్య ప్రాధాన్యతను గుర్తించి మహిళల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసిన మహానుబావురాలని కొనియాడారు. పూలే ఆశయాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు మెమెంటోలు అందజేసి సత్కరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే సత్యనారాయణ



నవతెలంగాణ-చిట్యాల

ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపురంతండా, చైన్‌పాక, జూకల్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం చింతకుంట రామయ్యపల్లిలో నూతన జీపీ బిల్డింగ్‌కు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని నూతన ప్రాంతీయ పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలు కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తిరుమలాపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనానికి ఎన్ఆర్ ఈజీఎస్ కింద రూ.8లక్షలు మంజూరు కాగా శంకుస్థాపన చేశారు. చివరిగా జూకల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడిచిందన్నారు. ఈ 13 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పాటుపడుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ ఒక్కొక్కటి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రైతులకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని చేరవేస్తూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో రైతు భరోసా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామన్నారు. భూములు లేని నిరుపేదలకు భూ నిర్వాసితులకు భూభారతి ద్వారా నూతనంగా పట్టాలిచ్చి హక్కు కల్పిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుట్లా తిరుపతి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా నాయకులు దొడ్డి కిష్టయ్య, ముకిరాల మధు వంశీకృష్ణ, మాజీ జెడ్పీటీసీలు పులి తిరుపతి రెడ్డి, ఓరం సమ్మయ్య, మాజీ సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుల కామెడీ రత్నాకర్‌రెడ్డి, యువజన సంఘం మండల అధ్యక్షులు అల్లకొండా కుమార్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి, గడ్డం కొమురయ్య, మాజీ సర్పంచులు మహేందర్, జవహర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 'పత్రికలు'

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వార్తాపత్రికలు దోహదపడతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని జూకల్‌లో నూతన జిపి బిల్డింగ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ క్యాలెండర్-2025ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నవతెలంగాణ పత్రిక ప్రజా గొంతుకగా పనిచేస్తుందన్నారు. అవినీతి అక్రమాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ విభిన్న కథనాలు రాస్తూ పేదల, కార్మిక, కర్షక శ్రమజీవుల సమస్యల పరిష్కారం కొరకై పాటుపడుతున్న పత్రిక నవతెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవిసత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు అల్లకొండ కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో కాంస్య పతకాలు



నవతెలంగాణ - ములుగు

సీఎం కప్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో ములుగు జిల్లాకు చెందిన విద్యార్థులు కాంస్య పతకాలు సాధించినట్లు బాక్సింగ్ కోచ్ మామిడిపెల్లి రమేష్ తెలిపారు. డిసెంబర్ 31 నుండి ఈ నెల 2 వరకు హైదారాబాద్ లోని(ఎల్బీ స్టేడియం) లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో ములుగు జిల్లాలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలకు చెందిన నవీన(50కేజీల విభాగంలో), సోనియా (46కే జీల విభాగంలో) ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వారిని పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద భాయ్, వ్యాయామ ఉపాధ్యాయులు త్రివేణి, శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



ఆరు గ్యారంటీలు నెరవేర్చాలి

- డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని, పండగల పేరుతో ప్రభుత్వం పథకాలకు కాలయాపన చేస్తుందని జిల్లా కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే కంద్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డ డబుల్‌బెడ్‌రూమ్ లబ్ధిదారులకు అందజేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 240 హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో భాస్కరగడ్డలో 416 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని, లబ్ధిదారులకు అందించకుండా స్థానిక ఎమ్మెల్యే రాజకీయ లబ్ధి కోసమే కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన 416 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా అప్పటి కలెక్టర్ల ఆధ్వర్యంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. కొంత మందికి పట్టాలు కూడా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక ఎమ్మెల్యే వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం మళ్లీ లబ్ధిదారులను మార్చడం దుర్మార్గమని అన్నారు. సంవత్సర కాలంగా లబ్ధిదారులు నాన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రూమ్ రెంట్లు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని, అలాంటి పేదలను ఇబ్బందులు గురిచేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గతంలో ఉన్న లబ్ధిదారులకు వెంటనే పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో లబ్ధిదారుల పక్షాన ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, జెడ్పి మాజీ వైస్ చైర్ పర్సన్ కల్లెప శోభ రఘుపతిరావు, మాజీ ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు కొత్త హరిబాబు మేకల రజిత, ఎడ్ల మౌనిక, ముంజపల్లి మురళి, మమత పూలమ్మ స్థానిక నాయకులు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్ దివాకర







నవతెలంగాణ - ములుగు

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్‌చార్జీ సంపత్‌రావు, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని గుర్తు చేశారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయా లని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. సావిత్రిబాయి జయంతిని పురస్కరించు కుని ఏటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపికైన జి నీరజ, వి జ్యోతి, జె మమత, టి. రాధిక, కే భాగ్యలక్ష్మి, కె జయశ్రీ, సిహెచ్ రాణి, ఎల్. పద్మ, వి రమాదేవి, పర్వతాల రమాదేవి, సిహెచ్. మాధురి దేవి, ఏ మధురిమ, కే సునీత, జి లక్ష్మి పద్మావతి, రిజ్వానా కౌసర్ బేగం, ఏం సమ్మక్క, బి. సుమలతాదేవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి ఈ సూర్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుల్లపల్లి సాంబయ్య, జి రమాదేవి, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, కేశవరావు, కొయ్యడ మల్లయ్య, మేనక, వెంకటేశ్వర్లు వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ ఆస్పత్రులను డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సందర్శన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆరోగ్యశ్రీ కలిగిన ఆసుపత్రులను ఐటిడిఏ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ క్రాంతికుమార్ ఎస్ఓ సురేష్‌బాబు శుక్రవారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. అనారోగ్యంతో ఐటీడీఏలో పనిచేస్తున్న అటెండర్ లక్ష్మి మృతి చెందిన విషయం తెలిసిందే అన్నారు. ఐటిడిఏ పీఓ చిత్రమిశ్ర ఆదేశాలతో ఐటీడీఏ సిబ్బంది గాని ఉద్యోగులు గాని ఆపదలు సంభవించినప్పుడు వారికి ఆరోగ్యశ్రీ తరపున మెరుగైన వైద్య పరీక్షలు అందించడానికి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులను పరిశీలించామని తెలిపారు. ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కలిగిన సంరక్ష, శ్రీనివాస కిడ్నీ సెంటర్, అజరా, గార్డియన్,ప్రతిమ, రోహిణి, ఎన్‌స్పార్, రిలీఫ్, రెడ్ క్రాస్ తదితర హాస్పిటల్ ను సందర్శించామన్నారు. ఆరోగ్యశ్రీ రోగులకు, నగదు చెల్లించే రోగులకు తేడాను పరిశీలించామన్నారు. గ్రామీణ నిరు పేదలకు ఆరోగ్యశ్రీ వరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం ప్రోగ్రామ్ మేనేజర్ మహేందర్, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ పమ్మి విక్రమ్, టీం లీడర్ సుమన్, ఆరోగ్యమిత్ర కొండా రమేష్ పాల్గొన్నారు.

ప్రజాగొంతుక 'నవతెలంగాణ'

పీఏసీఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, ఎంపీడీఓ



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తూ.. నవతెలంగాణ దినపత్రిక ప్రజా గొంతుకగా నిలుస్తోందని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, ఎంపీడీఓ శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నవతెలంగాణ-2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, ఎంపిఓ విక్రమ్ కుమార్, సూపర్ డెంట్ సత్యనారాయణ మూర్తి,సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు అజ్మీరా రాజు నాయక్,జక్కుల వెంకటస్వామి యాదవ్,బూడిద రాజా సమ్మయ్య,మల్హర్ మండల నవ తెలంగాణ రిపోర్టర్ చింతల కుమార్ యాదవ్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

- తహసీల్దార్, ఎస్సై, ఎంపీడీవో



నవతెలంగాణ-గణపురం

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ పత్రిక అని తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎస్సై రేఖ అశోక్, ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. ప్రజల పక్షాన నిలుచుండే పత్రిక నవతెలంగాణ అన్నారు. ఈ పత్రిక కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన ఉంటుందన్నారు. అంచలంచలుగా ఎదుగుతూ మంచి స్థాయిలో ఉందన్నా రు. ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చెంది ప్రజలకు మరింత దగ్గర కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజు, ఎంఆర్ఐ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్, తహసీల్దార్ సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజల పక్షాన ఉండే పత్రిక 'నవతెలంగాణ'



నవతెలంగాణ-గణపురం

ప్రజల పక్షాన నిలబడే పత్రిక నవతెలంగాణ ఒక్కటేనని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొనియాడారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నవతెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసేపత్రిక నవ తెలంగాణ అని. ఈ పత్రికలో ఏ వార్త వచ్చిన స్పష్టంగా ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. మాజీ జెడ్పీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ నారాగాని దేవేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పిన్నింటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పోశాల మహేష్‌గౌడ్, నాయకులు నాయకపు రఘుపతి గౌడ్, శ్రీధర్; తదితరులు పాల్గొన్నారు.



జాబ్ మేళా నిర్వహణ పనుల పరిశీలన

నవతెలంగాణ-గోవిందరావుపేట

పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని పి ఎస్ ఆర్ గార్డెన్ చల్వాయిలో , జిల్లా గ్రామీణాభివ ద్ధి సంస్థ ములుగు ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన నిర్వహించే మెగా జాబ్ మేళా పనులను అదనపు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఏం. సంపత్ రావు మరియు హైదరాబాద్ నుండి వచ్చిన ఈజీ ఎం ఎం అధికారులతో పర్యవేక్షించి తగు సూచనలు ఇస్తూ తగిన ఏర్పాట్లను చేయవలసిందిగా డిపిఎం సతీష్ ను ఆదేశించడం జరిగింది. ఇందులో భాగంగా అదనపు కలెక్టర్ ఏం సంపత్ రావు మాట్లాడుతూ ఈనెల 7న నిర్వహించే మెగా జాబ్ మేళాకు జిల్లా కలెక్టర్ చొరవతో పేరుగాంచిన 50 కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలుపుతూ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా నిరుద్యోగులు అయిన యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో డిపిఎం సతీష్, ఎంపీ ఓ శరత్ కుమార్, గోవిందరావుపేట, సిహెచ్ భారతి చల్వాయి పంచాయతీ సెక్రెటరీ, ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు రజియా,సుభాషిని, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హై స్కూల్‌లో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల యాజమాన్యం 25మంది మహిళ టీచర్లను సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే మొట్ట మొదటిసారిగా బాలికల పాఠశాలను స్థాపించి స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమ కారిణి అని, ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీని వాస్, ప్రిన్సిపల్ మధుకర్‌తోపాటు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ రిజ్వాన్‌బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి రమేష్, డిప్యూటీ సీఈఓ సరిత, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, జీసీడీఓ గౌసియా బేగం, బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, శ్రీనివాస్, శ్రీధర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అర్హులైన నిరుద్యోగ యువతకు గ్రూప్స్ 1,2,3,4, లతో పాటు రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్ తదితర రంగాలలో 4 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ అందిస్తున్నందున దరఖాస్తులు చేసుకోవాలని ఆ శాఖ జిల్లా అధికారి రవీందర్ శుక్రవారం తెలిపారు. దరఖాస్తు ను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కలెక్టరేట్‌లోని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో 2025, జనవరి 16 వ తేదీ లోగా సమర్పించాలని ఆయన సూచించారు.

బహుజనుల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేయాలి

మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



గౌడ జన బంధువులందరూ తమ సంక్షేమంతో పాటు బహుజనుల అభివృద్దే ధ్యేయంగా సామాజిక కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ అన్నారు. శుక్రవారం జనగామ మండల కౌండిన్య పరపతి సంఘం-2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాజలింగంగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా గౌడ జన బంధువులు ముందుకు సాగాలని కోరారు. ప్రతిగ్రామంలో ఉన్న గౌడ బంధువులు తమ కోసమే కాకుండా బహుజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి కౌండిన్య పరపతి సంఘం అధ్యక్షులు నామాల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించగా గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెక్కిళ్ల యాదగిరి, దూడల సిద్దయ్య గౌడ్, మెరుగు బాలరాజుగౌడ్, మూల రవిగౌడ్, నామాల రాజు గౌడ్, ఎలికట్ట మహేందర్ గౌడ్, అంబాల ఆంజనేయులు గౌడ్, మల్లారం రాజు గౌడ్, మల్లారం సంపత్ గౌడ్, బాల్నే రాజయ్య గౌడ్, బాల్నే సిద్దయ్య గౌడ్, మారబోని సిద్దయ్య గౌడ్ లతో పాటు పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రానికి చెందిన అరుకల కొమురయ్య మండలంలోని రేగుల గ్రామానికి చెందిన వేల్పుల ఎల్లమ్మ రేగులకు తండాకు చెందిన గూగుల్ సర్వం నాయక్ లు అనారోగ్యంతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆ కుటుంబాలకు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేయడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య కోఆప్షన్ మెంబర్ నసీర్ పట్టణ అధ్యక్షుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలగణపురం



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ.రాజయ్యను చీకొట్టడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి మండిపడ్డారు.శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రాజయ్య ప్రతి గడప గడప తిరిగినా కాంగ్రెస్ అధిష్టానం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు లేదన్నారు. కెసిఆర్ , కేటీఆర్, హరీష్‌రావుల మెప్పు పొందానికి నియోజకవర్గంలో అక్కడక్కడ తిరుగుతూ పిచ్చాసుపత్రిలో నుంచి వచ్చి పిచ్చోడిలాగా మతి భ్రమించి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరిని విమర్శించడం సిగ్గుచేటన్నారు.

ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్ మాజీ జెడ్పిటిసి వంశీధర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ మూర్తి డైరెక్టర్ మోహన్ నాయకులు అనిల్ సంపత్ భాస్కర్ గణపతి అంజనేయులు రాజు మధు బిక్షపతి కుమార్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

చేర్యాల మార్కెట్ చైర్‌పర్సన్‌పై అసత్య ప్రచారం

నవతెలంగాణ-బచ్చన్నపేట

చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత ఆత్మహత్యాయత్నం చేశారంటూ వచ్చిన వార్త అవాస్తవమని ఆమె భర్త నల్ల నాగుల వెంకన్న అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ అయితే ఆత్మహత్యయత్నం జరిగిందని కొందరు గిట్టని వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రాజకీయ సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఎలాంటివి లేవు కావాలనే దుష్ప్రచారం జరుగుతుందని ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. ప్రస్తుతం మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత ఆరోగ్యంగానే ఉందని తెలిపారు.

విద్యార్థులు ఆంగ్లభాషలో ప్రతిభను కనబరచాలి

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని విద్యార్థులు ఆంగ్ల భాషలో ప్రతిభను కనబరిచి జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పాలకుర్తి హెచ్‌ఎం ఓరుగంటి రమేష్ విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. మండల స్థాయి ఆంగ్లఉపన్యాస పోటీలలో పాలకుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.సిరి చందన మొదటి బహుమతి, బమ్మెర ఉన్నత పాఠశాలకు చెందిన వై.ప్రణీత ద్వితీయ బహుమతి, వావిలాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పి.ఆశరాణి తృతీయ బహుమతి సాధించారు. టెస్ట్ ఆఫ్ ఇంగ్లీషులో పాలకుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన డి.మానస తోపాటు బమ్మెర వావిలాల విద్యార్థినీలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఆంగ్ల భాష ఉపన్యాస పోటీలో ప్రతిభను కనబరిచిన విద్యార్థినిలను అభినందించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆంగ్ల భాష ఉపన్యాస పోటీల్లో విద్యార్థినిల ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి రవి, ఆంగ్ల ఉపాధ్యాయులు మరియా జతత, శోభ, స్వామి, సోమన నాయక్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి : డిపిఓ స్వరూపరాణి

నవతెలంగాణ-బచ్చన్నపేట



ప్రతీ గ్రామపంచాయతీలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డిపిఓ స్వరూపరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలింపూర్‌లో డీపీఓ పలురికార్డులను పరిశీలించి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను దుర్వినియోగం కాకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రికార్డును పారదర్శకంగా ఉండే విధంగా చూడాలన్నారు.అదేవిధంగా గ్రామాల్లోని డంపింగ్‌యార్డ్, నర్సరీ ప్రకృతి వనంలు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. క్యాష్‌బుక్, ఇర్నాల్ వంటి వాటిని సక్రమంగా నిర్వహించినప్పుడే అధికారులు సరైన క్రమంలో పనిచేస్తున్నట్లుగా భావిస్తామన్నారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా ప్రతిరోజు అందుతున్నాయా లేదా చూసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంటుందన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి సకాలంలో వేతనాలు అంది విధంగా చూడాలని అన్నారు. వీరి వెంట ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీవో కృష్ణ, మాజీ సర్పంచ్ నరేడ్ల బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-లింగాలఘణపురం

- నాబార్డు ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు డ్రోన్‌లు

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ధ్యేయమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం, వ్యవసాయ రంగంలో కూలీల కొరతను అధిగమించే దిశగా నేలతల్లి జఫర్‌గడ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు నాబార్డు ద్వారా మంజూరైన రెండు వ్యవసాయ డ్రోన్‌లను లింగాల ఘనపురం మండలంలోని వనపర్తి గ్రామ పంచాయతీలో నిర్వహించిన డ్రోన్‌ల ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్‌తో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసన సభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాబార్డు తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం, వరంగల్ క్లస్టర్ సహకారంతో దాదాపు 10మంది డ్రోన్‌పైలట్‌ను రూ.54.5లక్షల ఆర్థిక సహకారాన్ని అందించి, ప్రతి ఒక్క డ్రోన్ పైలట్ కు 12 రోజుల శిక్షణ ఇప్పించడం జరిగిందని, ఈ శిక్షణ ఎన్ఐపీహెచ్‌ఎం రాజేంద్రనగర్ లో మారుల్ డ్రోన్స్, సద్గురు ఫౌండేషన్ ద్వారా నాబార్డు ఏర్పాటు చేసిందన్నారు. శిక్షణ కార్యక్రమం తర్వాత వనపర్తి గ్రామ పంచాయతీకి చెందిన నేలతల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం, జాఫర్గడ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు నాల్ కిసాన్ అనే సంస్థ ద్వారా ఒక్కొక్క డ్రోన్ కు సుమారు రూ. 7.25 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో బ్యాంకు రుణం సుమారు రూ. 6 లక్షలు, రూ. 1.25 లక్షలు రైతు ఉత్పత్తిదారుల సంఘాల వాటా కలిగి ఉందన్నారు.

ఈ డ్రోన్‌ల వల్ల సుమారు 30 శాతం పురుగుమందు ఆదా అవుతుందన్నారు. అంతేకాక, క్యాన్సర్, ఇతర చర్మవ్యాధుల నుంచి రైతులకు ఉపశమనం ఉంటుందన్నారు. ఒక్కో డ్రోన్ సుమారు 20 ఎకరాల వరకు పిచికారీ చేసే సౌకర్యం కలిగి ఉందని, రైతు ఉత్పత్తిదారుల సంఘంలో ఉన్న రైతులకు కస్టమ్ హైరింగ్ (అద్దెకు) రూపంలో ఒక ఎకరానికి రూ.400 నుండి రూ.500 లకు డ్రోన్‌లను అద్దెకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఏఓ రామారావు నాయక్, ఏజీఎం నాబార్డు ఎల్. చంద్రశేఖర్, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్ రవీందర్, స్పందన, పంట స్వచ్ఛంద సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల చైర్మన్ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు : డీఈ రాంబాబు

ఓవర్ లోడ్‌ల నివారణకు విద్యుత్ శాఖ ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు

నవతెలంగాణ-పాలకుర్తి



వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ఓవర్‌లోడ్ సమస్య పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ట్రాన్స్‌పార్మర్లను మంజూరు చేసిందని, వాటిని వెంటనే ఏర్పాటు చేస్తామని రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని విద్యుత్‌శాఖ డీఈ రాంబాబు రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఓవర్‌లోడ్ సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు ఎలాంటి ఖర్చు లేకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు గ్రామాలను గుర్తించామని తెలిపారు. ఓవర్ లోడ్ సమస్యతో బాధపడుతున్న రైతులు మధ్య దళారులను ఆశ్రయించరాదని, విద్యుత్ శాఖ స్వయంగా ట్రాన్స్‌పార్మర్లను మంజూరు చేసి ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరిస్తుందని తెలిపారు. పాలకుర్తి సబ్ డివిజన్‌లో పాలకుర్తి మండలంలోని అయ్యంగార్‌పల్లిలో ఎస్ఎస్ 10, లక్ష్మీనారాయణపురంలో ఎస్ఎస్ 5, తీగారంలో ఎస్ఎస్ 19, ముత్తారంలో ఎస్ఎస్ 3, కొడకండ్ల మండలంలోని ఏడునూతలలో ఎస్ఎస్ 70, నీలి బండ తండాలో ఎస్ఎస్ 3, మైదం చెరువు తండాలో ఎస్ ఎస్ 6, సీఎం తండాలో ఎస్ఎస్ 1లో గల ట్రాన్స్‌పార్మర్లపై ఓవర్ లోడ్ ఉండడంతో విద్యుత్‌శాఖ అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసిందని తెలిపారు. విద్యుత్‌శాఖ ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లకు దళారులకు రైతులు ఎవరు డబ్బులు ఇవ్వరాదని సూచించారు.

పాలకుర్తిసబ్ డివిజన్‌లో ఓవర్ లోడ్ సమస్యను గుర్తించి దశలవారిగా విద్యుత్‌శాఖ అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఓవర్ లోడ్ సమస్య ఉన్న రైతులు ఎలాంటి డీడీలు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్, రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, సబ్ ఇంజనీర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా యాసంగి పంటలకు నీరు

పంటల సాగు భూముల కే రైతు బంధు

ఫిబ్రవరి10వ తేదీ లోపు మత్తడి పోయిస్తాం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-లింగాలఘనపురం

కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరంలాంటవని ,అశ్వరావుపల్లి కుడి కాలువ పనులు పూర్తి చేసి చెరువు, కుంటలు నింపి యాసంగి పంటలకు నీరు అందిస్తామని, ఎలాంటి ఆంక్షలు లేకుండా పంటలు సాగు చేసే భూముల కు రైతు బంధు ఇస్తామని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 11 లక్షల 43 వేల విలువ గల చెక్కులను, 87 మంది ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ 87లక్షల 10 వేల 92 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే యాసంగి పంటకు గోదావరి జలాలను అందిస్తామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపి రైతులు రెండు పంటలు పండించుకునే విధంగా సాగునీటిని అందిస్తామని స్పష్టం చేశారు . ఫిబ్రవరి 10వ తేది లోపు లింగాలఘణపూర్ చెరువు మత్తడి పోసే విధంగా ఏర్పాట్లు చేసి రెండో పంటకు నీరు అందే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా కూడా సంక్షేమ పథకాలను ఏ పరిస్థితుల్లోనూ ఆపడం లేదన్నారు. అలాగే ఒకప్పుడు సరైన సాగునీటి వసతులు లేక రైతులు వలస వెళ్తున్న ప్రాంతం ఈ మండలం అని, కానీ ఇప్పుడు పంటలు సమృద్ధిగా పండుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు గాను సంవత్సరంలోపు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు పూర్తిచేయనున్నట్లు వెల్లడించారు. అశ్వరావుపల్లి కుడి కాలువ పనులను జనవరి 8వ తేది లోగా పనులను పూర్తిచేసి, యాసంగి పంటకు సంక్రాంతికి రైతుల సాగు భూములకు నీరు అందిస్తామని వివరించారు.ఈ మండలాన్ని వ్యవసాయంలో మరింత అభివృద్ధి చేసే దిశగా అందరి సహకారంతో కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, ఆర్డీవో, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ ఉపేందర్, శ్రీశైలం, మార్కెట్ డైరెక్టర్‌లు మోహన్, శ్రీలతా జీడీకల్ దేవస్థానం చైర్మన్ మూర్తి, భి క్షపతి, నర్సయ్య, సిద్దులు, మల్లేశం, గణపతి, నాగరాజు, సోమనర్సయ్య, తహసీ ల్దార్ రవీందర్, ఎంపిడిఓ జలంధర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కడియం.. పొద్దుతిరుగుడు పువ్వొసంటోడు..

- ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలోకి వెళ్తాడు..
- సిగ్గుంటే రాజీనామా చేయ్..
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేపై పల్లా ఫైర్



నవతెలంగాణ-జనగామ

"నోటికొచ్చినట్టు వాగితే ఊరుకునేది లేదు.. కడియం శ్రీహరి జాగ్రత్త బిడ్డ" అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు పల్లా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఊసరవెల్లిలా రంగులు మార్చే కడియం శ్రీహరికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారే ఊసరవెల్లిగుణం కడియం శ్రీహరికి ఉందన్నారు. ఆయన బిడ్డకు ఎంపీ టికెట్ ఇస్తే పైసలతో సహా వెళ్లి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గులాబీ జెండా కింద గెలిచిన ఆయనకు ఏమాత్రం సిగ్గు శరం ఉన్నా వెంటనే రాజీనామా చేయాలన్నారు. ప్రజల దయాదాక్షిణ్యాలు, గులాబీ పార్టీ జెండా కింద గెలిచి.. పదవులు, అధికారం అనుభవించి.. ఇప్పుడు ఆ పార్టీ అధికారంలో లేకపోయేసరికి అధికారంలో ఉన్న పార్టీకి మారిన నువ్వు.. ఇవ్వాళ నీతులు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. వయసు మీద పడి రాజకీయంగా చివరి దశకు వచ్చిన నీవు మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు.

జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలంతా తనలాంటి ఊసరవెల్లులకు గోరి కడతామని తెలిపారు. ఏడాది కాలంలో దాదాపు 1000పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పేదప్రజలకు అందించామని తెలిపారు. వ్యక్తిగతంగా వైద్యం విషయంలో నీలిమ హాస్పిటల్ ద్వారా వందలాది మందికి సేవలు అందించామని చెప్పారు. 2024లో తమ బీఆర్ఎస్ నాయకులు అద్భుతమైన పోరాట పటిమతో ప్రజలకోసం పని చేశారన్నారు. ఈ ఏడాదిలో నూ అదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. జనగామ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని, అందుకు ప్రజలు సహకరించాలన్నారు.

ఈ సమావేశంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోగల జమున, బీఆర్ఎస్ నాయకులు గద్దల నర్సింగరావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌విడుదల చేయాలని అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్‌కు బీసీసంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి, ఉపాధ్యక్షులు నిమ్మల కుమారస్వామి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని, ఇంజనీరింగ్, పిజి, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలని, స్కీమును 2008లో పెట్టినట్లుగా యదాతథంగా ఆమలు చేయాలని కోరారు.కాలేజీ విద్యార్థులకు సంవత్సరంకు రూ.20 వేల స్కాలర్షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలని, ఇంటర్ మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ రేటు రూ.1800 నుండి రూ.15 వేలకు పెంచి మొత్తం ప్రభుత్వమే మంజూరు చేయాలన్నారు. బిసి కాలేజీ హాస్టళ్లకు. గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు. బి.సి స్టడీ సర్కిల్ బడ్జెట్ ను 200 కోట్లకు పెంచాలి. అన్ని ఉద్యోగ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలని.ఇప్పుడు అందించేటువంటి స్కాలర్షిప్ లో ఒక్కో విద్యార్థులకు 5500 మాత్రమే ఇస్తున్నారని, ధనిక రాష్ట్రమైన తెలంగాణలో కూడా కనీసం 20,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షులు మారబోయిన శ్రీనివాస్, సురేష్, రాజు, నరేష్, భాస్కర్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో మహిళలు అణిచివేతపై పోరాడాలి







ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య

నవతెలంగాణ-జనగామ

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య పిలుపునిచ్చారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా కే వరలక్ష్మి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య పాల్గొని మాట్లాడారు. సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా పూణేలో జ్యోతిరావుపూలే సావిత్రిబాయిపూలే కలిసి మొట్టమొదటి బాలికల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. విద్య నేర్పడమే కాదు సమాజంలో ఉన్న అస్పృశ్యతకు వ్యతిరేకంగా అణిచివేతకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కవయిత్రి గా తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరచడం కోసం కృషి చేశారన్నారు.మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి వచ్చిన సందర్భంగా వారికి దగ్గరుండి వైద్య సేవలు అందించారు అన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించారు అన్నారు. ఆ సందర్భంగా ప్లేగువ్యాధి సోకి 1897 మార్చి 10న మరణించారు అన్నారు. తన లక్ష్యం కోసం పనిచేసిన మహోన్నతమైన వ్యక్తిత్వం సావిత్ర బాయి పూలే భారతీయ మహిళలకు స్ఫూర్తినిచ్చారన్నారు. ఆమె చేసిన కృషి ఫలితంగా నేడు మహిళలు అన్నిరంగాల్లో అవరోధాలు ఎదిరించి ముందుకు వస్తున్నారు అన్నారు. మహిళా హక్కుల కోసం అణచివేతకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని ఐద్వాగ మహిళా సంఘాలు, సామాజిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు గతంలో డిమాండ్ చేసినట్లు గుర్తుచేశారు. కానీ ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని నిర్ణయించడం హర్షించదగినది అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సునంద, మహిళాఉపాధ్యాయురాళ్లు ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, ఆధునిక మహిళ సావిత్రిబాయి పూలే 195వ జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జనగామ మండలంలోని శామీర్‌పేట ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాలు పి.సరోజనను ఘనంగా సన్మానించారు.అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో హెచ్‌ఎం జే.లచ్చిరాం మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా, సంఘసంస్కర్తగా, ఆధునిక మహిళగా వితంతు సంఘసంస్కర్తగా, భారతదేశంలోని పేదవారి పక్షపాతిగా అద్భుతమైన సేవలు అందించి కోట్లమందిలో స్ఫూర్తిరగిలించారని సావిత్రి పూలేను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజన,రతన్‌సింగ్, బి.జయరాం పాల్గొన్నారు.

పాలకుర్తి : మహిళా సమాజానికి సావిత్రిబాయి పూలే ఆదర్శమని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. తొలి తెలుగు మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని వావిలాల ఉన్నతపాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, పాలకుర్తి కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో, గూడూరు ఉన్నత పాఠశాలలో బహుజన సమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో, పాలకుర్తి లో గల ఐలమ్మ విగ్రహం వద్ద రజక వత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరిమదార్, తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాలమంజుల,రాష్ట్ర అధ్యక్షులు చిట్యాల యాకయ్య, పి.యాకస్వామి, మామిండ్ల శివ, బుజేందర్, జె.సోమన్న, బొంకూరి ఉప్పలయ్య, దారావతు శ్రీనివాస్, సైదులు, రామచందర్ నాయక్, ఈదునూరి ప్రసాద్, చెరుపెల్లి కుమార్, శ్రీకాంత్, కిరణ్, ప్రశాంత్, సాయికృష్ణ, నాగేష్ పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలం గోపాల్ నగర్ లోని మల్లు స్వరాజ్యం కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా ఉపాధ్యక్షురాలు సహాయ కార్యదర్శి కర్రె మమత కొమ్ము సిరిషలు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఈదేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలని సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి కవిత కర్రె పరమేశ్వరి ఎనగందుల స్వప్న ముక్క పద్మ లక్కపల్లి సౌభాగ్య, తుడుంఅనిత గుడ్ల హేమలత తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ మరియు ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 194 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ నర్సింగరావు, అల్వాల రాజు, జోగి రెడ్డి, శ్రీపతి ప్రశాంత్, పాకాల కుమార స్వామి, తుడుం రాజ్ కుమార్, ఆల్వాల అనిల్‌కుమార్, అల్వాల విజయ్ ,తుర్కపల్లి శ్రీనివాస్, మనపెల్లి భూమయ్య, కొల్లూరి రవి, అలవాల సిద్ధులు, భావనడ్లపెల్లి శ్రీను, గుడ్ల మనోహర్, పెంటయ్య, చెప్యాల మల్లయ్య, బండారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పూర్తి చేసి డివైడర్ సెంటర్ లైట్లను వేయాలి

● సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో నెహ్రూ సెంటర్ నుండి మంగళి కాలనీ వరకు రోడ్డును త్వరగా పూర్తి చేసి, డివైడర్ వేసి సెంటర్ లైట్లను వేయాలని సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సోమయ్య డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మున్సిపల్ డీఈ ఉపేందర్‌కు టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జరిగింది. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ సూర్నపు సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నెహ్రూ సెంటర్ నుండి మంగళి కాలనీ వరకు డివైడర్, సెంటర్ లైట్లను వేయాలని, లేనిఎడల పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు దేవత్ హేమానాయక్, ఇల్లుటూరి లాలయ్య, మందుల మహేందర్, ఎర్ర శ్రీనివాస్, ఇస్తారి, శ్యామల వెంకన్న, తొల్లబాబు రావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్‌కు మహబూబాబాద్ జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు దాసరి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఐడీవోసీలోని కలెక్టర్ చాంబర్‌లో వారు కలెక్టర్‌కు మొక్కను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐడీవోసీ నాలుగవ తరగతి సిబ్బంది భాగ్యలక్ష్మి, శంకర్, మధు, పాపారావు, మురళి, అరుణ్, గోపి, రాహుల్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన సతీష్‌గౌడ్

నవతెలంగాణ-గూడూరు



టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్‌ను మండ లంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా బీసీల సమస్యలపై చర్చించారు.

వంద శాతం ఆస్తి పన్ను వసులే లక్ష్యం

మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరులు అయిన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూర్‌పట్టణంలో పేరుకుపోయిన బకాయి వసూళ్లలో భాగంగా వసూల్ల కార్యక్రమం ముమ్మరం చేశామని, 2024- 25సంవత్సరానికి గాను భారీగా పేరుకుపోయిన ఆస్తి పన్ను, నల్ల పన్ను, ట్రేడ్ లైసెన్స్, అడ్వర్‌టైజ్‌మెంట్ టాక్సెస్ దారులకు నోటీసులు ఇచ్చి రెండు మూడు రోజులుగా సంబంధిత పేరుకుపోయిన బకాయిదారులకు మౌఖికంగా చెప్తున్నా కాని ఇంతవరకు టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. టాక్స్ పన్నులు చెల్లించి పట్టణ అభివద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, ఆర్ఐ రాజయ్య హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి వసతి కల్పించాలని వినతి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని టిఎల్ఎఫ్ మాజీ అధ్యక్షురాలు బందు విజయ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండు రోజుల్లో మంచినీటి సౌకర్యం కల్పించకపోతే ఖాళీ బిందెలతో మహిళలు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలని కోరారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కురవి



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కురవి మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి వాంకుడోత్ బాలాజీ టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ టీపీటీఎఫ్ విద్యారంగ సమస్యల తో పాటు సామాజిక సమస్యల పరిష్కారాలకై పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఓడెల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ దైద వెంకటేశ్వర్లు, మండల నాయకులు వెంపటి విజయరాజ్, భూక్యా బాలాజీ, చిందం శ్రీనివాస్, శీలం వెంకట్రాజ్, విజయలక్ష్మి గోనె కార్తీక్, మురళి, గోరంట్ల వినోద్, మూరగుండ్ల రవిలు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

నవతెలంగాణ-మరిపెడ



సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు నారాయణ అన్నారు. తమ డిమాండ్ల ను పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ (ఏఐటీ యూసీ అనుబంధం) ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు మరిపెడ మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం మూడవరోజుకు చేరుకుంది. ఈకార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు పి.వెంకన్న, కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఉపాధ్యక్షుడు ఎం.వెంకన్న, కోశాధికారి అంజి, సభ్యులు కార్తీక్, వెంకటేష్, వెంకన్న, బద్రు, హనుమంతు, వెంకన్న, వీరన్న, రమేష్, మధు, రమేష్, ఎల్.వెంకన్న,సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం.. మందులు పంపిణీ..

నవతెలంగాణ -మరిపెడ



పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని బాలవికాస కార్యాలయంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సిరి, సూపర్‌వైజర్లు సుదర్శన్, ఆచార్యులు, ఏఎన్ఎం ఝాన్సీ, జనవికాస సంస్థ మండల కో-ఆర్డినేటర్లు గంధసిరి ఉపేంద్ర, జుజ్జూరి ఉపేంద్ర డోనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు జ్యోతి, లలిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడాలి: ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టి చాకిరీ చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. జనవరి 1 నుండి 31వ తేదీ వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-11లో భాగంగా శుక్రవారం ఆపరేషన్ స్మైల్ పోస్టర్స్‌ను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. .చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీసీఎస్ సీఐ హతీరాం, డీసీఆర్‌బీ సీఐ సత్యనారాయణ, ఎస్‌బీ సీఐ చంద్రమౌళి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగావని, బీఆర్‌టీ కో-ఆర్డినేటర్ లక్ష్మి, సీడబ్ల్యూసీ మెంబెర్ డేవిడ్, చైల్డ్ లైన్ కో- ఆర్డినేటర్ వెంకటేష్, సూపర్‌వైజర్ కళ్యాణి, పీసీ, సుప్రజ అధికారులు, సిబ్బంది, ఆపరేషన్ స్మైల్-11 టీంలు పాల్గొన్నారు.

విద్యతోనే మహిళా సాధికారత సాధ్యం..

● కలెక్టరేట్‌లో ఘనంగా.. సావిత్రిబాయి

● పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతిఏటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, సీపీవో సుబ్బారావు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, డీహెచ్‌వో మరియన్న, డిపిఓ హరిప్రసాద్, కలెక్టరేట్ ఏవో పవన్‌కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి జయంతి



● ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

అణగారిన వర్గాల ప్రజలు, స్త్రీల అభ్యున్నతి కొరకు జీవితాంతం కృషిచేసిన వ్యక్తి, భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్‌లో ఎన్టీఆర్ స్టేడియంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో వాకింగ్ ట్రాక్ శంకుస్థాపన చేసి కాళోజీ వాకర్స్ సోసియేషన్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్‌కు ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏలూరులో జరిగిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో ఉత్తమ సేవా పురస్కారము రావడం అభినందనీయమన్నారు. కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి చేసిన ఆమహనీయురాలు సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించడం జరిగిందని ఈరోజు దానికి శంకుస్థాపన చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డ్ కౌన్సిలర్ దండబోయిన వెంకన్న, డీఈ ఉపేందర్, నిమ్మల శ్రీను, ఖలీల్, అసోసియేషన్ గౌరవ సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య కోశాధికారి సోమ విష్ణువర్ధన్, కుర్ర మహేష్, సభ్యులందరూ పాల్గొన్నారు.

మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

● సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ వినతిపత్రం అందించినట్లు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు తెలిపారు. నెల్లికుదురు మండల శాఖ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మురళీనాయక్ వివిధ గ్రామాల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పెరుమాండ్ల బాబుగౌడ్‌తో కలిసి శుక్రవారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులను, సమస్యలపై ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ సీపీఐ(ఎం) పార్టీ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించమన్నారు. మండలంలో రామన్నగూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని ఇంటి స్థలాలు కోసం పంపిణీ చేసి పేద వారిని ఆదుకోవాలని తెలిపారు. కాచికల్ గ్రామ పంచాయతీ నుండి శ్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణం చేసి రైతులను అదుకొవాలని, కాచికల్ నుండి మేచరాజుపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ఆర్టీసీ బస్సును నడిపించాలని తెలిపారు. అకాల వర్షాలకు తెగిపోయిన చెరువుల కట్టలను మరమ్మతులు చేసి ఎస్సారెస్పీ నీళ్లు విడుదల చేసి ఏసంగి పంటలకు నీరు రైతులకు అందించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కోసం బోర్లు మంజూరు చేయాలని, నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, మంచినీటి సమస్య తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునిగలవేడు పంతులుతండా శివారు నుంచి వచ్చిన ఎస్సారెస్పీ కాలువ నుంచి గ్రామ మామిడికుంట కాలువను మంజూరు చేసి ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు అందించాలని, మునిగలవీడు నుండి బుజ్జన్నపేట వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

మహిళ విద్యాభివృద్ధికి సావిత్రి బాయిపూలే కృషి అభినందనీయం







నవతెలంగాణ-గార్ల:

ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి అందుకోసం పాటుపడిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, ఐద్వా జిల్లా నాయకురాలు అలువాల సత్యవతిలు అన్నారు. భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతిని సీపీఐ(ఎం) ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక మంగపతిరావు భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి అలువాల సత్యవతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) ఐద్వా నాయకులు ఎ.వీరాస్వామి,కె.రామకృష్ణ, ఎం కే.మౌలానా, కె.మహేశ్వరావు, వి.కొండయ్య, ఎం.అశోక్, జి.వీరభద్రం, ఎస్. నాగరాజు, కె.సుజాత, నాగమణి, పద్మ, కార్యకర్తలు ఉన్నారు.

మరిపెడ:

చదువుల తల్లి, భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలను టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మరిపెడ మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలోని అందరు ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించారు. ఈసంధర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్దనా చారి మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే ఆనాటి శ్రమ ఫలితం గానే, ఈనాడు మహిళాలోకం అన్ని రంగాలలో ముందున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జన్మ దినాన్ని మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకుగాను రాష్ట్ర ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బామ్ సెప్ రాష్ట్ర భాద్యులు బాణోతు సోమ్లా నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆమెడ అరుణశ్రీ, గుం డెపుడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, యూటీఎఫ్, మరిపెడ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గుగులోతు లింగానాయక్, చెరుకుపల్లి ప్రభాకర్, భాధ్యులు మంగు, లాల్ చంద్, దేవ్లా, రంజిత్ కుమార్, నరేంద్ర ఉపాధ్యాయినిలు సుభాషిణి, భారతి, కుసుమ లత, నీల, త్రివేణి, స్పందన, వసం తకుమారి, రాధ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:

వెనకబడిన అణగారిన వర్గాలకు చెందిన మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే ప్రోత్సాహం అందించారని ఆమె స్ఫూర్తితో నేటి సమాజంలో మహిళ విద్యాభివృద్ధికి అందరు ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎఆర్ డీఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్, ఆర్ఐ భాస్కర్, సోములు, అధికారులు, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు:

సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలు అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య, మున్సిపాలిటీ చైర్ పర్సన్ రామ చంద్రయ్య, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ జయసింగ్, ఉపాధ్యాయ సంఘ బాధ్యులు సుధాకర్ చారి, విప్లవరెడ్డి, ముత్తేలింగం, శ్రీనివాస్, జనార్ధన్, దర్గయ్య, తిరుమలేష్, చంద్ర మౌళి, సురేందర్ అశోక్‌కుమార్, అరుణ్ కుమార్, చైతన్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణిలు నివాళులర్పించారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిద్దాం..

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి ఘనంగా నిర్వహించారు . ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని , కేంద్రంలో పరిపాలిస్తున్న మనువాద పాలకుల మోసపూరిత విధానాలపై కంకణబద్దులై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బోడ శ్యామల దేవి, గుండె విమల, సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, సోమరపు ఎల్లయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు, వల్లందాస్ సామేలు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే మొదటి తరం ఉద్యమకారిణి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, మండల అభివృద్ధి అధికారిని క్రాంతి కుమార్‌లు హాజరయ్యారు. మొదట సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసినటువంటి వారిలో సావిత్రిబాయి పూలే మొదటి తరం ఉద్యమకారుని అని అన్నారు. అనంతరం కాంప్లెక్స్ పరిధిలోని 19 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. జరిగింది. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంట పుష్పలత, వీవోఏ కళావతి, వార్డ్ మెంబర్ కొంతం స్వరూప, కేసముద్రం పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, రావుల మురళి, గ్రామ పెద్దలు గండి శ్రీనివాస్, పెదగాని రవి, కొంతం శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.ఏకాంబ్రం, బి.సత్యనారాయణ, తండా సదానందం, ఎం.ఏకాంబ్రరం, మార్గం శ్రీనివాస్, వి.నాగేందర్, కె.పార్వతి, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, హరికృష్ణ, ఆఫీస్ అవార్డినేట్ యూ.నవీన్, పాఠశాల విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రకటన పట్ల యూటీఎఫ్ హర్షం...

నవతెలంగాణ-మహబూబాబాద్

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ, ప్రతి సంవత్సరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.మురళీకష్ణ, ఎస్‌కే.యాకూబ్‌లు శుక్రవారం హర్షం ప్రకటించారు.

మహిళా ఉపాధ్యాయురాళ్లకు సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194 జయంతి సందర్భంగా 'జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహణ సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ శనగపురంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా చైతన్య, మంజుల, సువర్ణ లను ఘనంగా సన్మానించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశరథి శ్రీధర్ అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో దాశరథ శ్రీధర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని బాలికలు చదువు పట్ల ఆసక్తిని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం , జి.వెంకన్న, బి.వెంకన్న, టి.పర్వతాలు, సీహెచ్.ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జి. బాలు, వి.మధు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయురాళ్లకు ఘన సన్మానం

నవతెలంగాణ-బయ్యారం:



జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్య క్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల యందు జి.లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు బాలు నాయక్, టీటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి రూప్లానాయక్, టీఎస్ టీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బద్రు నాయక్‌ల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు కె.సంధ్యారాణి, లావణ్య, బి.పల్లవి, ఎం.సునీత, ఆర్.శ్రీలత, టి.వనజ, డి.అరుణ, ఎస్.నాగలక్ష్మిలను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవేంద్రచారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులుగా రూపుదిద్దుకొని సావిత్రిబాయి పూలే ఆశయ సాధనలో నడవాలని, సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య

క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంఈవో

నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు గుణాత్మక విద్య అందుతుందని మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం టీపీటీఎఫ్ 2025 క్యాలెండర్‌ను ఆ సంఘం మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎంఈవో ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీటీఎఫ్ నిబద్ధత కలిగిన సంఘమని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి, పాఠశాల పరిరక్షణకు టీపీటీఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు రెట్టింపు ఉత్సాహంతో, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



కోటగుళ్లు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



నవతెలంగాణ-గణపురం
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు భూపాలపల్లికి చెందిన తిప్పర్తి సురేష్ కుమార్ రెడ్డి నివేదిత దంపతులు దాన బస్తాలను శుక్రవారం అందజేశారు. వారు మొదట గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గోశాల గోమాతలకు దానబస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

పూలే ఆశయసాధనకు కృషి చేయాలి

- బాలాజీ ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్
సావిత్రిబాయి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని బాలాజీ ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలను సమర్పించి వేడుకలను ప్రారంభించారు. సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలందరినీ ప్రిన్సిపాల్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొలిక్కి రాని 'ఇందిరమ్మ' దరఖాస్తుల సర్వే !

- మండలంలో 50శాతం పరిశీలన పూర్తి
- లబ్ధిదారుల సంఖ్య తేలేదెప్పుడో ?

నవతెలంగాణ-మల్హర్‌రావు
ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలనలో అందిన దరఖాస్తుల పరిశీలన మండలంలో ఇంకా కొలిక్కి రాలేదు. కారణం యాప్ మొరాయించడంతో అలస్యమవుతుంది.బ మరికొన్ని రోజుల్లో దరఖాస్తుల సర్వే పూర్తవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటివరకు మండలంలో 50 శాతం మేర సర్వే పూర్తికాగా, ఎంపీడీఓ సూపర్ చెకింగ్ చేస్తున్నారు. మండలంలో మొత్తం 15 గ్రామాలు ఉండగా ఒక్కో గ్రామంలో కనీసం 5శాతం దరఖాస్తులను వీరు పరిశీలించి అర్హులను నిర్ధారించనున్నారు.

మల్హర్‌రావు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే గత నెల 9 నుంచి ప్రారంభమైంది. కొన్నాళ్ల క్రితం నిర్వహించిన ప్రజాపాలన సభల్లో మండలంలో ఇళ్ల కోసం 8,937 దరఖాస్తులు అందగా ఇప్పటి వరకు 5,214 ఇళ్లలో పరిశీలన పూర్తయింది. ఇందులో 4,291 దరఖాస్తుల వివరాలను ఆన్లైన్ లోనూ నమోదు చేశారు. 923 దరఖాస్తులు పరిశీలన పూర్తియై ఆలైన్లో నమోదు చేయాల్సి ఉంది. ఇందిరమ్మ యాప్ సర్వర్ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో సర్వే కొంత మేర నెమ్మదిగా సాగుతోంది. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల ఆధారంగా సర్వే కొద్ది రోజుల్లోనే పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. దరఖాస్తుదారులు ఒకచోట, స్థలం ఒక చోట ఉండడం, కొందరి చిరునామాలు దొరకకపోవడం, మరికొందరు ఇల్లు వద్దని చెప్పడం వంటి కారణాలతో కొన్ని దరఖాస్తులు మిగిలిపోతున్నట్లు, ఇలాంటివి 4నుంచి 5శాతం మేర ఉండగా దరఖాస్తులు ఉన్నట్టుగా తెలుస్తోంది. సర్వే పూర్తయ్యాక గ్రామపంచాయతీల్లో ఎంపీడీఓ 5శాతం మేర సూపర్ చెకింగ్ చేస్తే లబ్ధిదారుల సంఖ్య తేలనున్నట్లు తెలుస్తోంది.

నూరు శాతం కష్టమే...
దరఖాస్తుల ఆధారంగా సర్వే వంద శాతం పూర్తి చేయడం కష్టమేనని ఉద్యోగులు భావిస్తున్నారు. కొన్ని ఇళ్లను వదిలేయడంపై అధికారులు వివరణ కోరగా సిబ్బంది చెప్పిన సమాధానాలతో ఇలా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. కొందరు ఒక చోట దరఖాస్తు చేసుకోగా.. వారి స్థలం మరో గ్రామంలో ఉండడం, కొందరు ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు ఇచ్చిన చిరునామాలో ఎవరూ లేకపోవడం, మరికొందరు కన్నుమూయడం, ఇంకొందరు ఫోన్లు తీయడం లేదని సమాచారం. అంతేకాక పలువురు సర్వేకు వచ్చిన సిబ్బందితో తమకు ఇల్లు అవసరం లేదని చెబుతుండగా, చాలా మంది ఇతర గ్రామాల్లో నివసిస్తూ సొంత గ్రామంలో ఇల్లు కావాలని కోరుతున్నట్లు తెలిసింది. ఇలాంటి దరఖాస్తులన్నీ పోను మిగిలిన వాటినే అప్‌లోడ్ చేయనున్నారని సమాచారం.





పద్మశాలి సొసైటీ నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల
మండల కేంద్రంలో శుక్రవారం పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన క్యాలెండర్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఆవిష్కరించారు. పద్మశాలి తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా, చిట్యాల పద్మశాలి మండల అధ్యక్షులు కట్కూరి నరేందర్, పద్మశాలి నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ చిట్యాల గ్రామ అధ్యక్షులు ఈగ కోటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. పద్మశాలి సంఘం నాయకులు కొక్కుల సదానందం, చింత కింది శ్రీనివాస్ సామల ధనుంజయ, కొక్కుల రాములు శ్యామల సత్యం తదితరులు పాల్గొన్నారు.



ఎల్టా ఆధ్వర్యంలో 'వక్తృత్వ పోటీలు'

నవతెలంగాణ-గణపురం
ఎల్టా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరైన 8, 9వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి ఇంగ్లీష్ భాష ఒలింపియాడ్ మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కె రవికుమార్, జె జాషువా-జడ్పీహెచ్ఎస్(చెల్పూర్), జె.అరుణ్(జడ్‌పిహెచ్ఎస్, బుద్దారం), ఎండీ శైలాని(జెడ్పీహెచ్ఎస్ గణపురం), ఎండీ హీన, టీ రిషిత, టి అక్షయ, జి వెన్నెల మోడల్ స్కూల్ విద్యార్థులు 18వ తారీఖున జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ ఎంపికైన విద్యార్థులను అభినందించి ఇంగ్లీష్ భాష నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించాడు. ఎల్టా నాయకులు గోసుకుల వీరన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భాష నైపుణ్యాలను పెంపొందించడానికి ఎల్టా ప్రతి సంవత్సరం స్వచ్ఛందంగా పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి ఆకర్షణీయమైన నగదు బహుమతి అందచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్ పి శ్రీనివాస్, ఇంగ్లీష్ భాషోపాధ్యాయులు ఏ రాజు, రవికుమార్, పీఈటి సరిత, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-టేకుమట్ల
టేకుమట్ల మండలం గరిమిళ్ళపెల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కాళేశ్వరం, మహదేవపూర్ లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ గుంటోజు వెంకన్న అప్తాల్మిక్ 85మందికి కండ్ల పరీక్షలు నిర్వహించి 45మందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ చేసి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ హాజరై కంటి సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకుని సలహాలు ఇచ్చారు.



సురక్ష ఆస్పత్రి ఆధ్వర్యంలో మహా బిక్ష

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హరిహర చతుర్రుప అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప మాలాధారులకు సురక్షా మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గూటం రాంప్రసాద్ రెడ్డి, సమ్మిరెడ్డి, గూటం హరిప్రసాద్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దంపతులు సుమారు 300 మందికి కుటుంబ సభ్యులు మహా బిక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి బిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ లట్ట రాజబాబు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలు ఏర్పాటు చేయాలి

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహదేవపూర్
మంథని నియోజకవర్గం పెద్దపల్లి జిల్లా పరిధిలో బేగంపేట, ఖమ్మంపల్లి, గుంజపడుగు, వెంకటపూర్, భూపాలపల్లి జిల్లా పరిధిలోని పలిమెల, కాళేశ్వరం, దామెరకుంట, బోర్ల గూడెంలను నూతన ప్రాథమిక వ్యవసాయ కో ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. శుక్రవారం పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌లకు వినతి పత్రాలు అందజేసి ఆయన విన్నవించారు. ఆయనవెంట పలువురు నాయకులు ఉన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



చదువుల తల్లి సావిత్రిబాయి పూలే
పీఏసీఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు
భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి... సావిత్రిబాయి పూలే అని పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప మొండయ్య మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు అన్నారు. పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పెద్దతూండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వం అధికారికంగా పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల గ్రామ శాఖ జక్కులవెంకటస్వామియాదవ్, అడ్వాలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీరా రాజునాయక్, కాంగ్రెస్ నాయకులు మండల రాహుల్, అడ్వాల మహేష్, కిషన్ నాయక్, రాజునాయక్ పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో....
మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి అధ్యక్షతన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఉపన్యాసకులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మహాదేవపూర్ మండల కేంద్రంలో...

నవతెలంగాణ-మహాదేవపూర్
మహాదేవపూర్ మండల కేంద్రంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆస్పత్రి ఆవరణంలో పూలే చిత్రపటానికి ఆస్పత్రి సూపరింటెండెంట్ గంట చంద్రశేఖర్ పూల మాల వేసి నివాళి అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కోట రాజబాబు పాల్గొని సావిత్రిబాయి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతయ్య మాట్లాడారు. సమాజంలో స్త్రీలకు సమానత్వం కోసం పోరాడిన మహాత్మురాలని తెలిపారు బీసీ కుల సంఘం నాయకులు గడ్డం స్వామి, బేడ బుడగ సంఘాల నాయకులు కొండపల్లి రాములు, వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు శేఖర్, మైనార్టీ నయుం, ఆస్పత్రి సిబ్బంది, దళిత సంఘ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



స్త్రీవిద్యకు సావిత్రీబాయి పూలే కృషి

నవతెలంగాణ-గణపురం
స్త్రీవిద్య కోసం సావిత్రీ బాయి పూలే విశేష కృషి చేశారని హెచ్ఎం దేసు సతీష్ కుమార్ కొనియాడారు. సావిత్రీ బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి హెచ్ఎం సతీష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు భరత్‌కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఫ్, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడి సరిత తదితరులు పాల్గొన్నారు.



నైన్‌పాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో...

నవతెలంగాణ-చిట్యాల
మండలంలోని నైన్‌పాక గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘసంస్కర్త మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయి పూలే సంఘంలో సాంఘిక దురాచారాలను, అంటరానితనం వితంతు వివాహాలపై ఆమె పోరాడిందన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఉపాధ్యాయులు అనిల్, గవాస్కర్, సదానందం శ్యాం సుందర్, రాజేష్, విక్రముద్దీన్ పాల్గొన్నారు.



పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల
మహిళా హక్కుల కోసం పోరాడిన ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఏవైఎస్ నాయకులు పుల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. యువత మహిళలు, విద్యార్థులు పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏవైఎస్ మండల అధ్యక్షులు సరిగుమ్ముల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొడారి సారయ్య, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి, సీనియర్ నాయకులు అంబాల అనిల్ అంబేద్కర్ యువజన సంఘం మండల సహాయ కార్యదర్శి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి పాఠశాలలో...

నవతెలంగాణ -కోల్‌బెల్ట్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. దేశ చరిత్రలో మహిళల విద్య కోసం పోరాడిన ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే అని ఆమె చేసిన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు.



కాటారం మండల కేంద్రంలో

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం
కాటారం మండల కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీఎస్‌పి మంథని నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపుయాదవ్ పాల్గొని పూలే సేవలు కొనియాడారు. తుడుం దెబ్బ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఈసీ మెంబర్ దయ్యం పోచయ్య, ఆటో యూనియన్ నాయకులు మారపాక వెంకట స్వామి, రవీందర్,రాజయ్య పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్(బాలురు) హైస్కూల్‌లో

నవతెలంగాణ-మహాదేవపూర్
సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జడ్పీహెచ్ఎస్‌బాలుర హైస్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మహాదేవపూర్ మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతి, రాజయ్య ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి లచ్చన్న అనిల్‌కుమార్, సుదయ్య, సన్మాన గ్రహీతలు శ్రీలత అనిత, షాజహా బేగం, కవిత పాల్గొన్నారు.



అంబటిపెల్లి పాఠశాలలో
మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక హై స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. హెచ్ఎం వెంకటరాజం, ప్రాథమిక పాఠశాల మొండయ్య రెండు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో..
మహాముత్తారంలో రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం, సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సొసైటీ అధ్యక్షురాలు లింగ మల్ల రమాదేవి హాజరై మాట్లాడారు. సత్యశోధక్ సమాజ్‌ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢ నమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కోసం పోరాటాలు చేసిందన్నారు. ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. గౌతమ్ మోడల్ స్కూల్ వి రామచంద్రరెడ్డి ప్రధానోపాధ్యాయులు వి సౌజన్య, కె విరోనిక, జి రవళి, సిహెచ్ లక్ష్మి, డి మౌనిక, రామన్న పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్
మహాదేవపూర్ మండల కేద్రంలో మహాత్మ జ్యోతిరావుపూలే మార్కెట్ యార్డ్ సముదాయంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పూలేకు నివాళులు అర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలు గురించి మెరుగు లక్ష్మణ్ కొనియాడారు. అనంతరం మహాదేవపూర్ మహిళా కార్యదర్శి కల్పనను సన్మానించారు. అలాగే ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మన్, రాష్ట్ర ఆర్గనై జేషన్ కార్యదర్శి లింగాల రామయ్య ఆధ్వర్యంలో పూలె జయంతి నిర్వహించారు. మహాదేవపూర్ ఎస్ఐ పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ తెలంగాణ సౌత్ జోన్ అధ్యక్షులు కోరిపెల్లి ప్రసాద్, సుంకే మధు కర్, బీసీ సంఘం నాయకులు విజయగిరి సమ్మయ్య శ్రీనివాస్, కారంగుల బాపూరావు, జాగృతి జిల్లా కో కన్వీనర్ వెన్నంపెల్లి మహేష్, మెరుగు నరసింహస్వామి, తెలంగాణమాల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్
భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన మోతే ఐలమ్మ(50) ఇటీవల అనారోగ్యంతో మరణించింది. శుక్రవారం దళిత బహుజన ఫ్రంట్ (డిబీఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మ తురాలి కుటుంబ సభ్యులకు 4000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మాదాసి శ్రీనివాస్, గిన్నారపు మైబు, మాదాసి సుదర్శన్, మాదాసి సుధాకర్, మ తురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో సింగరేణి విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్
తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ మండలస్థాయి టెస్టులో సింగరేణి పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ ప్రథమ స్థాయిలో నిలిచాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో శుక్రవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈఎల్ టీఏ) ఆధ్వర్యంలో మండలస్థాయి టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ టెస్టులో ప్రథమ స్థానంలో నిలిచిన హర్షవర్ధన్‌ను పాఠశాల కరస్పాండెంట్ కే మారుతి, ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.



టేకుమట్ల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

- అధ్యక్షుడుగా బొంగోని నరేష్

నవతెలంగాణ టేకుమట్ల
జయశంకర్-భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. టేకుమట్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బొంగోని నరేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా అంబుల కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి సంతోష్ గౌడ్, కోశాధికారిగా ఎడ్ల సురేష్‌యాదవ్, కార్యదర్శిగా ఆకునూరి సతీష్‌ని ఎన్నుకున్నారు. సమావేశంలో అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ మండల ప్రెస్ క్లబ్ కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కార్యవర్గ సభ్యులు బొజ్జపెల్లి రాజేందర్, సుంకరపల్లి దేవేందర్, కన్నూరి రమేష్, మేడిపల్లి నరేష్, కూకట్ల దేవేందర్, రొంటాల సురేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

3వ రోజు... సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-చిట్యాల
మండల కేంద్రంలో మూడు రోజుల నుండి సివిల్ సప్లై హమాలీల సమ్మె కొనసాగుతోంది. శుక్రవారం సివిల్ సప్లై హమాలీ సంఘం అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ... సివిల్ సప్లై హమాలీ కార్మికులతో చర్చలు జరిపి పెంచిన రూ.29 జీవోను 31 డిసెంబర్ వరకు విడుదల చేస్తామ్మని చెప్పిన కమిషనర్ ఇంతవరకు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. 18 డిసెంబర్ న సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని, బోనస్‌ను రూ.7500 నుండి రూ.10000 కు పెంచాలని, కుట్టుకూలి రూ.1200 నుండి రూ.1500, మహిళా కార్మికులకు రూ.6000 నుండి రూ.10000, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని, అన్ని మండల పాయింట్‌లలో 10వేల టన్నుల గోదాంలు నిర్మించాలని డిమాండ్ చేసారు. తమ సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని విజ్ఞప్తి చేశారు. సమ్మెలో ఆరెపల్లి సమ్మయ్య, ఆరేపల్లి ఎల్లయ్య, దాసరి సాంబయ్య, కట్కూరి కుమార్, మొలుగూరి ఐలయ్య, ఆరేపల్లి శ్రీనివాస్, శీలపాక నాగరాజు ,ముత్యాల మధు, గుర్రం నరసయ్య కట్కూరి శ్రీనివాస్, సరిగొమ్ముల రాజేందర్, జన్నె సుమన్, ఆరెపల్లి వినోద తదితరులు పాల్గొన్నారు.





పెంచిన సివిల్ సప్లై హమాలి రేట్ల జీవో విడుదల చేయాలి : సీపీఐ(ఎం), సీఐటీయూ

నవతెలంగాణ-వెంకటాపురం

సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రభుత్వ అధికార యంత్రాంగం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెంచినర రేట్ల జీవోను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద హమాలీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి వారు మాట్లాడారు. సివిల్ సప్లై హమాలి కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసిందని, నూతన రేట్లకు పెంపుపై కార్మిక సంఘాల సమక్షంలో అధికారులు 2024 అక్టోబర్ 3నన చర్చలు జరిపి రూ.26 నుండి రూ.29కి పెంచారని అన్నారు. 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియర్స్‌తో సహా చెల్లిస్తామని, మహిళా స్వీపర్‌లకు గోదాంల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలపై అదనంగా రూ.1000 ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు 3 నెలలు పూర్తి కావస్తున్నా కనీసం జీవో కూడా జారీ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీలు పోడెం రమేష్, రాంబాబు, పోలం రవి ,పడాల రామకృష్ణ, పసుపులేటి గిరిబాబు, కృష్ణ, వెంకటేశ్వర్లు, గోపాల్, సాంబరావు, నరేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



త్యాగశీలి సావిత్రీబాయి ఫూలే : కేవీపీఎస్

నవతెలంగాణ - ములుగు

త్యాగశీలి సావిత్రిబాయి ఫూలే అని కేవీపీఎస్ జిల్లా నాయకులు జన్ను దేవేందర్ అన్నారు. ములుగు మండలం భూపాల్‌నగర్ గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేవేందర్ మాట్లాడుతూ... సావిత్రి బాయి బతికినంతకాలం అందరికీ విద్యా వైద్యం, సమాన అవకాశాల కోసం జీవితాన్ని ధారబోశారని అన్నారు. ప్రకృతి వనరులు ప్రజలందరికీ అందాలని కోరుకున్నారని, కానీ, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆమె ఆశయాలకు విరుద్ధంగా విద్యను సంతలో సరుకుల్లా అమ్ముకుంటున్నారన్నారు. మోడీ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానమే ఇందుకు నిదర్శనం అన్నారు. యూనివర్సిటీలను కూడా ప్రయివేటుపరం చేయడం, పాఠ్యాంశాల్లోనూ మూఢాచారాలను జొప్పించడం, విద్యార్థులపై అశాస్త్రీయ భావజాలన్ని రుద్దడం శరవేగంగా అమలు చేస్తున్నారన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలకు భంగం కలిగిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పుడు 'ఒకే దేశం ఒకే ఎన్నిక' పేరుతో ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ పునా దులను దెబ్బ తీస్తున్నారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలిస్తూ పేద ప్రజలపై పన్నుల భారం మోపు తున్నారని విమర్శించారు. సావిత్రిభాయి ఫూలే స్ఫూర్తితో ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల్ని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెడ సతీష్, ననిగంటి శివ, దుప్పటి ఇండియన్, దుప్పటి అభిలాష్ సుకన్య తదితరులు పాల్గొన్నారు.



ఈఎల్‌టిఏ జిల్లాస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఒలంపియాడ్, ఉపన్యాస పోటీలలో చల్వాయి మోడల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ గుండు కుమార్ తెలిపారు. శుక్రవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ములుగు జిల్లా ఎల్తా అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, ఎంఈఓ దివాకర్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. మండల స్థాయి ఉపన్యాస పోటీలో కే మోహన 8వ తరగతి మొదటి బహుమతి , బి రక్షిత ఎనిమిదో తరగతి రెండవ బహుమతి సాధించిందన్నారు. మరో విభాగంలో తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ మండల స్థాయి పోటీలో పి స్నేహ తొమ్మిదవ తరగతి మొదటి బహుమతి, కే సంజనా 9వ తరగతి రెండవ బహుమతి సాధించిందన్నారు. అనంతరం సదరు విద్యార్థులను, గైడ్ టీచర్లను, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రాజగోపాల్, అపర్ణ, ప్రణీతను ప్రిన్సిపాల్ అభినందించారు. త్వరలో ములుగు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు.

కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు అంబాల మురళి

నవతెలంగాణ-గోవిందరావుపేట



దేశ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమాన పరుస్తూ మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు అంబాల మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వ హించగా మురళి హాజరై మాట్లాడారు. అమిత్ షా బేశరతుగా దేశ ప్రజ లందరికీ క్షమాపణ చెప్పాలని అన్నారు. అంబేద్కర్‌ని అవమానించడం దు ర్మార్గమని దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. దేశ ప్రజ లందరికీ సమాన హక్కులు కల్పించి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మ హెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయనపై అనుచిత వ్యాఖ్య లు చేయడం తగదన్నారు. అమిత్ షా రాజీనామా చేసే వరకు పోరా టాలు ఉధృతం చేస్తామని తలిపారు. బి కుటుంబరావు, జి. సమ్మయ్య కె.యాదగిరి, స్వప్న, స్వామి, రాజు, రవి రాజేష్ గోపి పాల్గొన్నారు.

సోషల్ టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాని ప్రతిష్ఠ తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో నేడు శనివారం జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులందరు ప్రతి పాఠశాల నుండి ఇద్దరు పదివ తరగతి విద్యార్థులు హాజరు కావాలని ఆదేశించారు. మరింత సమాచారం కోసం సోషల్ ఫోరమ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతర్ల సతీష్ 9550627233 గుగులోత్ రాందన్ 7382058587 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఎస్‌టీయూటీజీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -తాడ్వాయి



మండల కేంద్రంలోని ఇందిరానగర్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్‌టియుటిజి సంఘం వార్షిక క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు చేతుల మీదుగా శుక్రవారం లాంఛనీయంగా ఆవిష్కరించారు. నూతన సంవత్సర ఒరవడిని ఎస్‌టియుటిజి కొనసాగించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం కృష్ణయ్య ములుగు జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్, తాడ్వాయి మండల ప్రధాన కార్యదర్శి శాంసన్ ఉపాధ్యాయులు రాజ్ కుమార్, రాజ బాబు, వనిత, కవిత, శ్రవంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు 7న మెగా జాబ్ మేళా...

సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ- ములుగు



ఈనెల 7న ములుగు జిల్లాగోవిందరావుపేట మండలం చల్వాయి సోమలగడ్డ క్రాస్ రోడ్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్స్‌లో ములుగు జిల్లా నిరుద్యోగ యువతకు జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ ఈజీఎంఎం ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర శుక్రవారం తెలిపారు. అర్హత ఆసక్తి గల యువతకు వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు చెప్పారు. మంత్రి దనసరి సీతక్క హాజరై ప్రారంభోత్సవం చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని పదవ తరగతి నుండి పీజీ వరకు ఉత్తీర్ణత అయిన వారికి వివిధ 50 ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగా అవకాశాలు కల్పిస్తు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. పలు కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాకు హాజరై వివిధ సెక్టార్ల వారీగా సుమారు 15000 ఉద్యోగాలను భర్తీ చేయనుననట్టు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాలలోని ప్రైవేటు కంపెనీలలో ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగా అవకాశాల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో జవహర్‌రెడ్డి, తాహసిల్దార్ సృజన్‌కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



జాబ్ మేళాను నిరుద్యోగులైన యువత సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి అధికారులు ఎంపీడీవో జవహర్‌రెడ్డి తహసీల్దార్ సృజన్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. ఈనెల 7న మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు పిఎస్ఆర్ గార్డెన్స్‌లో మెగా జాబ్ మేళా ఉంటుందన్నారు. ఈ సదవకాశంను జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు అర్హత కలిగి ఆసక్తిగల వారు నిజ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు. వివిధ 36 ప్రైవేటు కంపెనీల లో నేరుగా ఉద్యోగాలు కల్పిసూ, ఉచితంగా 30 రోజుల శిక్షణ ఇస్తూ ఉద్యోగ అవకాశం కల్పించే సంస్థలు మెగా జాబ్ మే ళాకు వస్తున్నట్టు చెప్పారు. సుమారుగా 15 వేల ఉద్యో గాలను ప్రైవేట్ సంస్థల ద్వారా భర్తీ చేసి రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాలలోని ప్రైవేటు కంపెనీలలో ములుగు జిల్లా నిరుద్యోగ యువతకు అవకాశంను వినియోగించుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలకు తోడ్పాటుగా ఉండాలిని కోరారు.

మహిళలు పట్టుదలతో ముందుకు సాగాలి



• ఆర్సీఓ హరి సింగ్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

మహిళలు పట్టుదలతో ముందుకు సాగితే అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ హరిసింగ్ తెలిపారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్రీడా పాఠశాల కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా లెక్చరర్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం పూలే దంపతులు చేసిన సంఘ సేవ గురించి ఆర్‌సిఓ వివరించారు. మాట్లాడారు. సావిత్రిబాయి పూలేను బాలికలు ఆదర్శంగాతీసుకోవాలన్నారు. యుఆర్‌జెసి ప్రిన్సిపాల్ రాజునాయక్, కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి లెక్చరర్లు సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రేణుక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మహిళా లెక్చరర్లను ఘనంగా సన్మానించి పూలే దంపతుల సేవలను కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణించాలన్నారు. అధ్యాపకులు వెంకటయ్య జ్యోతి ఫాతిమా, జీవవేణి, మున్ని, సుమలత భావన, సంపత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే : ఎంఈఓ

నవతెలంగాణ-గోవిందరావుపేట

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని మండల విద్యాధికారి గొంది దివాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీపీఎస్ చల్వాయి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఈఓ దివాకర్ హాజరై మాట్లాడారు. దేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే విశేష కృషి చేశారని ఆమె సేవలు కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించడం సంతోషం అన్నారు. ఉపాధ్యాయులు శ్రీ వాసుదేవరెడ్డి, శివ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మాధవిలత, కే రాణి, పీ పావని, స్రవంతి, అరుంధతి, ప్రహారికను సన్మానించారు. ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంజుల, విజయ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో..

దేశంలో మహిళలకు చదువు అవసరమని ప్రోత్సహించిన మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ములుగు జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు అంబాల మురళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.బి.కుటుంబరావు జి. సమ్మయ్య కె. యాదగిరి మేరీల స్వప్న, స్వామి పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి పూలే : చందా భద్రయ్య

నవతెలంగాణ-మంగపేట

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఈ తరానికి ఆదర్శ మూర్తి అని పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు కొత్త మల్లూరు ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడు చందా భద్రయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు బాలబోయిన రమాదేవి నితాటి నాగలక్ష్మిలను ప్రధానోపాధ్యాయుడు చందా భద్రయ్య, ఉపాధ్యాయుడు కొమరం శ్రీనివాసరావు తో సన్మానించారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో

నవతెలంగాణ-మంగపేట

భారతీయ సంఘసంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయురాలు రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగట్టు చిన్న మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే సేవలు కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు విద్యాభివృద్ధి కోసం ఆమె భర్త జ్యోతి రావు పూలేతో కలిసి బాలికల పాఠశాల ప్రారంభించిందని అన్నారు. కుల వ్యవస్థ పిత స్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహిళా మణి పూలే అన్నారు. ఆమె రగిలించిన స్ఫూర్తితో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. మండల సీనియర్ నాయకులు ఎల్పి ముత్యాలు, ఎస్ఎస్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఆక రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.











ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సోలం కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మజ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మహిళల విద్యను ప్రోత్సహించి అందుకోసం చారిత్రక పోరాటం నడిపిన ధీమశాలి సావిత్రిబాయి పూలే అని కృష్ణయ్య కొనియాడారు. అందుకే మహిళా అభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉపాధ్యాయులు పోరిక శంకర్, శాంసన్, రాజ్‌కుమార్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



800 మంది విద్యార్థులకు సహాయం

నవతెలంగాణ-వెంకటాపురం

ఖమ్మం గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని టేకులబోరు, మంగవాయి, ముక్కునురుపాలెం, రామచంద్రపురం, మొర్రవానిగూడెం, ఆలూబక, బర్రెబొంద, ఎదిర గ్రామాల్లోని జియస్‌యస్ చైల్డ్ కేర్ సెంటర్‌లోని 800 మంది విద్యార్థులకు దుప్పట్లు, జంతికలు, పేస్ట్ లు, బ్రష్‌లు, సబ్బులు, పెన్నులు, పౌడర్, ఆటబొమ్మలు, తినుబండారాలు, గిఫ్ట్ ప్యాకెట్స్ మొర్రవానిగూడెంలోని చైల్డ్ కేర్ సెంటర్లో ప్రధానోపాధ్యాయులు జజ్జరి నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది మురళీధర్ రెడ్డి, సతీష్ పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు జజ్జరి నాగేశ్వరరావు, జీయస్‌యస్ చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం రాజేష్, ముర్రం రజిని, పున్నాం ఆంజనేయులు, కాల ఉదయ్, కొర్స జ్యోతి పాల్గొన్నారు.



ఆదివాసీ హక్కుల ప్రధాత జైపాల్ సింగ్ ముండా

నవతెలంగాణ-మంగపేట

సమకాలీన సమాజంలో ఆదివాసీల మనుగడ కోసం ఉద్యమించిన మహానేత జైపాల్ సింగ్ ముండా ఆదివాసి హక్కుల ప్రదాత అని మన్యసీమ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆదివాసీ ప్రజా సంఘాల మండల శాక సలహాదారు గొప్ప వీరయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ లో జైపాల్ సింగ్ ముండా 122వ జయంతి వేడుకలను ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జైపాల్ సింగ్ ముండా విగ్రహ ప్రతిష్ఠ ప్రతిపాదిత స్థలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ సింగ్ ముండా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు నల్లెబోయిన లక్ష్మణ్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీరయ్య మాట్లాడారు. నేడు ఆదివాసీలు అనుభవిస్తున్న హక్కులు జైపాల్ సింగ్ ముండా రచించిన 5వ, 6వ షెడ్యూలు పుణ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు గొప్ప వీరయ్య, మాజీ జడ్పీటీసీ గుమ్మడి సోమయ్య, అయ్యోరి యానయ్య, చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, తోలెం నర్సింహా రావు, పోలెబోయిన ఆదినారాయణ, తాటి నాగరాజు, పూనెం రాములు, కొమరం రవి, అన్నెబోయిన సమ్మయ్య, మద్దెల అంజయ్య, జబ్బ రవి, పోదెం నాగేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంపదకు మూలం మానవ శ్రమే

- దేశంలో 82 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువన పేదలు
- దేశానికి వామపక్షమే ప్రత్యామ్నాయం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్

నవతెలంగాణ-భూపాలపల్లి



సంపదకు మూలం మానవ శ్రమే అని, దేశంలో 82 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువన పేదలు ఉన్నారని, దేశానికి వామపక్షమే ప్రత్యామ్నాయం అని, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా 2వ రోజు రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా పెట్టుబడిదారులకి కొమ్ము కాస్తున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు మాత్రం అభివృద్ధి చేస్తున్నామని చెప్తూనే సామాన్య ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గే విధంగా జిఎస్టి లాంటి విధానాలను తీసుకొచ్చి ప్రజలకు తీవ్ర స్థాయిలో ఆర్థిక నష్టాలను తెచ్చిపెడుతుందన్నారు. ప్రజల్ని దారి తప్పించడానికి ఉన్మాదం వంటి హింసాత్మక చర్యలకు పాల్పడుతూ కార్పొరేట్లను కాపాడుకునే అటువంటి పద్ధతిని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. దాని ప్రతిఫలమే దేశానికి అయినా 155 లక్షల కోట్ల అప్పు అని, దేశంలో 82 కోట్ల మందికి పైగా దారిద్ర రేఖకు దిగువన ప్రజలు ఉన్నారని అన్నారు. దాదాపు 17కోట్లమంది ఒక పూట ఆకలితో ఉంటున్న ప్రజలు ఉన్నారని, రోజురోజుకీ దేశంలో ఆకలి చావులు పెరుగుతున్నాయన్నారు. శ్రమ చేస్తున్న ప్రజలేమో పేదలుగా మారుతుంటే శ్రమను ఉపయోగించుకొని మార్కెట్లో పెట్టుబడి పెట్టే పెద్ద వ్యవస్థ మాత్రం రోజురోజుకీ బలపడుతుందన్నారు. బీజేపీ మోడీ విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రానున్న రోజులలో పెట్టుబడిదారీ వ్యవస్థ నశిస్తుందని ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. దేశంలో ప్రజల ఆకలిని తెలుసుకొని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది తమ పార్టీనేనని అన్నారు. రానున్న రోజుల్లో దేశానికి సోషలిజం స్థాపనలో సీపీఐ(ఎం) కీలకపాత్ర ఉండబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, చెన్నూరి రమేష్, గుర్రం దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఆత్మకూరు శ్రీకాంత్, చింతల రజనీకాంత్, సంఘం ప్రీతి,ఆపుదారి రమేష్, శేఖర్‌తోపాటు 50మంది ప్రతినిధులు పాల్గొన్నారు.



డిపెండెంట్ల ఏజ్ లిమిట్ పెంపు ఘనత మాదే

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

నవతెలంగాణ-గణపురం

ఏఐటీయూసీ డిమాండ్ తోనే సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితి 35 నుంచి 40 ఏండ్లకు పెంచేందుకు సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం కేటీకే ఓసి-3 (యూజీ) గనిలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఎల్ శంకర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో నూతన గనులు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని, ఈ విషయంపై యాజమా న్యంతో చర్చించడం జరిగిందని త్వరలోనే నూతన గనుల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు సంఘంగా గెలిచిన అనతి కాలంలోనే పలు డిమాండ్లను సాధించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 40 సంవత్సరాల వయసుకు పెంచడం పెంచడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని విజేందర్, ఓసి3 సెక్రటరీ కృష్ణ, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు శ్రీకాంత్, శ్రీనివాస్, మహేందర్, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్‌లు వెంకటస్వామి, అజయ్, హరీష్, సలహాదారు సంగే శ్రీనివాస్, మైన్స్ కమిటీ సభ్యులు పల్లి కృష్ణ, సేఫ్టీ కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాస్ పిట్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్
ములుగు - భూపాలపల్లి

శనివారం జనవరి 04, 2025



దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతూకు ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వ టీచర్లు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... సుమారు 50 పైగా పాఠశాలలను ప్రారంభించిన చరిత్ర సావిత్రిబాయి పూలేకు ఉందని తెలిపారు. సుమారు 2000 మందికి అనాధ పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి చదువు నేర్పించడం జరిగిందన్నారు. కుల వివక్షత పైన, అంటరానితనం తదితరవి రూపు మాపేందుకు విశేష కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ సావిత్రిబాయి కూడా ప్లేగు వ్యాధితో 1997 మార్చి 10న చనిపోయిందని తెలిపారు. ఆమెకు చేసిన సేవకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వం ఆమె జయంతిని పురస్కరించుకొని టీచర్స్ డే గా ప్రకటించాలని, భారతరత్న అవార్డు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం మహిళా టీచర్లకు శాలువతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ప్రసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్, రాకేష్, జడల రాజేశ్వరి, లావణ్య వనిత టీచర్స్ రమేష్, రాజయ్య,కోమల, ఈశ్వరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పూలే ఆశయ సాధన కోసం పనిచేయాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి ప్రీతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సావిత్రిబాయి పూలే ఆశయా సాధన కోసం పనిచేయాలని భూపాలపల్లి ఐద్వా జిల్లా కార్యదర్శి ప్రీతి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి కేంద్రంలో సావిత్రిబాయి 194వ జయంతి పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... నాటి కాలంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా ఎదుర్కొని క్షుణ్ణంగా పరిశీలించి సమాజంలో స్త్రీ అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టి మహిళా సాధికారతకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కరణ వాది సావిత్రిబాయి పూలే అన్నారు. ప్రతి ఒక్కరు నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతిఘటించాలని సూచించారు. ఐద్వా అధ్యక్షురాలు వంగాల విజయలక్ష్మి, సభ్యులు, ఉషారాణి, విజయ, స్వాతి, రాజేశ్వరి, రజిని, రజిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మహిళ దినోత్సవం నిర్వహించడంపై కృతజ్ఞతలు

యూత్ కాంగ్రెస్ నాయకుడు సురేందర్ మాదిగ

నవతెలంగాణ-మల్హార్‌రావు



ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవాన్ని మహిళ దినోత్సవంగా నిర్వహించడంపై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లుగా యూత్ కాంగ్రెస్ నాయకుడు కేశారపు సురేందర్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సావిత్రి భాయ్ పూలె మహిళ విద్య కోసం పాటుపడి కుల వ్యవస్థకు వ్యతి రేకంగా పోరాడారన్నారు. అంటరానితనం, వివక్ష నిర్మూలనకు, వితంతు పునర్వివాహానికి మద్దతు ఇవ్వడంతోపాటు బాల్య వివా హాలకు వ్యతిరేకంగా కృషి చేశారన్నారు. వివక్ష, విద్య,సామాజిక సంస్కరణలపై ఆమె దృష్టి సారించారని కొనియాడారు.

మహిళల అభివృద్ధికి కృషి చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు స్మరణ్ కుమ్మరి రాజకుమార్ అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చదువులతల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... నేడు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దానికి ప్రధానమైన కారణం సావిత్రిబాయి పూలే చేసిన సేవలేని అని కొనియాడారు. మహిళలకు విద్య అందించాలని విశేష కృషి చేశారని, సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరిచిపోలేనివి అన్నారు. నేడు ఉన్న ప్రభుత్వాలు కనీసం మహిళలు, రక్షణ చట్టాలు పగడ్బందీగా అమలు చేయడం లేదనీ ఆరోపించారు. తక్షణమే మహిళలకు రక్షణ చట్టాలు అమలు చేయాలని, వారిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అర్జున్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

కెటికె -6 కేంటిన్‌ను పరిశీలించిన ఎస్ ఓటు జిఎం

నవతెలంగాణ -కోల్ బెల్ట్



భూపాలపల్లి ఏరియాలోని కెటికె-6 కేంటిన్ ను ఎస్ఓటు జిఎం కవీంద్ర శుక్రవారం పర్సనల్ మేనేజర్ మారుతి తో కలిసి పరిశీలించారు. ఉదయం షిఫ్ట్ లో కార్మికులతో కలసి వారు టిఫిన్ ను తింటూ కార్మికులు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను వారి ద్వారా తెలుసుకున్నారు. పిట్ సెక్రటరీలు శ్రీనివాస్ , లక్ష్మీనారాయణలు క్యాంటీన్ సమస్యలను సవివరంగా వారి దష్టికి తీసుకెళ్లారు. తదనంతరం గని మేనేజర్ రామ్ భరోసా మెహతా , వెలోర్ ఆఫీసర్ దీపా పోద్దార్ లను ఆ సమస్యలను సత్వరమే పరిష్కరించవలసిందిగా కవింద్ర ఆదేశించారు.

పతకాలు సాధించిన క్రీడాకారులకు జీఎం సన్మానం

నవతెలంగాణ -కోల్ బెల్ట్



బిలాస్పూర్ లో ఎస్ ఇ సి ఎల్ లో కంపెనీ లెవెల్ లో జరిగిన బాడ్మింటన్ లో గోల్డ్ , సిల్వర్ మెడల్స్ సాధించిన సింగరేణి క్రీడాకారులను శుక్రవారం భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి తన కార్యాలయంలో సత్కరించారు.డబుల్ విభాగంలో పి శంకర్, జనరల్ మజ్దూర్, కేటీకే 1 ఇంక్లైన్ గోల్డ్ మెడల్ సాధించగా, సింగిల్స్ విభాగంలో ఓదెలు సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది

జిల్లాస్థాయిలో అవార్డులకు ఉపాధ్యాయులు ఎంపిక

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రతి పాఠశాలలో జయంతి వాడికి వేడుకలు అధికారికంగా జరుపుకోవాలని ఆదేశాలిచ్చారు. దీంతోపాటు ప్రతి మండల నుండి ఒక ఉత్తమ ఉపాధ్యా యురాలను జిల్లాస్థాయిలో అవార్డులకు ఎంపిక చేసింది. మహదేవపూర్ మండలం నుండి కాలేశ్వరం హై స్కూల్ హెచ్ఎం అన్నపూర్ణ, పలిమెల మండలంలోని లంకలగడ్డ పాఠశాల ఎల్ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఉమారాణి మహాముత్తార మండలంలోని ములుగుపెల్లి హైస్కూల్ అసిస్టెంట్ చంద్రకళను ఎంపిక చేశారు ఈ ఈ సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులను ఉపాధ్యాయులు మండలస్థాయి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్



హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి కోటిచింతల రామ్మోహన్ రావు అధికారులు నాయకులు పాల్గొన్నారు.



పాటల పల్లకిలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రమేష్ చంద్ర

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 12న వరంగల్ లో జరిగే పాటల పల్లకి లో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమ కళాకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రమేష్ చంద్ర కోరారు శనివారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 12న కవి కళాకారుడు ఉద్యమ నేత నేర్నాల కిషోర్, రాష్ట్ర అన్వోస్ వెంకన్న, సాంస్కృ తిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కళాకారులకు అవమానం జరిగిందనానరు. వారి అవసరాలకు ఉపయోగించుకొని కళాకారుల గొంతు కోశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారునిగా ఎన్నుకోబడ్డ మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ 500 మందికి ఉద్యోగాలు ఇస్తే అందులో అర్హత లేని వాళ్లే ఎక్కువ ఉన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో నిరుద్యోగ కళాకారులైన తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం న్యాయం చేస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆదుకుంటామని ప్రస్తావించారని అన్నారు. మొన్నటికి మొన్న 9 మంది ఉత్తమ కవులైన మేధావులకు ఆర్థిక నజరానా అందించారని అన్నారు. ఈ వేదిక ద్వారా తమ సమస్యలను చెప్పుకునే అవకాశం వచ్చిందని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యమ కళాకారులు కవులు రచయితలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కళాకారులు కొంద్ర కుమార్, సెగ్గెమ్ శ్రావణ్ కుమార్, జన్ని యుగంధర్, పుల్ల ప్రతాప్ కట్ల శ్రీనివాస్, డప్పు సత్తి, కుమ్మరి రాజేందర్, రేణిగుంట్ల పవన్ కళ్యాణ్, మల్లన్న శాస్త్రాల తిరుపతి మంద సరస్వతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | జనవరి 04, 2025 www.navatelangana.com

బాలికా విద్యతోనే సామాజిక చైతన్యం

- ఆడపిల్లకు చదువు అనేది అంతకుమించి జీవితం
- సావిత్రి బాయి పూలే జీవితం ప్రతి ఆడపిల్లకు ఆదర్శ
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో మాధురీ షా తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏటా జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ రోజుల్లో ఆడపిల్ల బయటకు రావడం పెద్ద విషయమన్నారు. ఆనాటి సమాజంలో ఆడపిల్లకు చదువు ఉండేది కాదని, అంటరానితనం, కుల, లింగ వివక్ష ఎక్కువగా ఉండేదని, అలాంటి పరిస్థితుల్లో సావిత్రి బాయి పూలే 9 ఏళ్ల ఉండేవారని, అప్పటికే ఆమెకు పెళ్లి జరిగిపోగా, ఆడపిల్ల చదువుకోవాలనే ఆలోచనతో తన 18వ ఏటా 54 పాఠశాలలను స్థాపించి, ఎంతో మంది ఆడబిడ్డలకు స్ఫూర్తిదాయకంగా నిలించిందని పేర్కొన్నారు. ప్రతి ఆడపిల్లకు విద్య ఎంతో అవసరమని, ఖచ్చితంగా ఆడపిల్లలు అందరూ చదువుకోవాలని, ఆడపిల్ల చదువుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థినులు బడికి ప్రతిరోజూ హాజరు కావాలని, వారి చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యలో ఆపేయకూడదని, విద్య పట్ల బాలికల నమోదును పెంచాలని, మరింతగా ఆడపిల్లల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బడికి వచ్చే బాలికకు చదువు అనేది అంతకుమించి జీవితం అన్నారు. భవిష్యత్తులో విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని, బాలికలకు అండగా నిలవాలని, సావిత్రి బాయి పూలే ఆలోచనలను ముందు తరాలకు అందించాలని, ఆమె జీవితాన్ని ప్రతి ఆడపిల్ల ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

అనంతరం 12 మండలాల వారీగా ఒక్కొక్కరు చొప్పున 12 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను, మహిళా ఎంఈఓలను మొమెంటో, ప్రశంసాపత్రాల తోపాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు మహిళా ఉపాధ్యాయురాళ్లు పాటలు పాడారు. అలాగే సావిత్రి బాయి పూలే గురించి సందేశాన్ని చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, అన్ని మండలాల ఎంఈఓలు, మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఏఎంఓ శ్రీనివాస్, ఏపీఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-పాలకుర్తి

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప తెలిపారు. శుక్రవారం స్వరూప మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థిని, విద్యార్థులు 4వ తరగతి చదివి ఉండాలని సూచించారు. 2024 డిసెంబర్ 21 నుండి 2025 ఫిబ్రవరి 1 వరకు ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. వివరాల కోసం 9000057201 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

రాజకీయ కోణంలో ఉన్న నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మార్కెట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన క్యాలెండర్లు ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నెమరుగముల వెంగళరావు మధుసూదన్ ఏఎంసీ డైరెక్టర్లు కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కిసాన్‌సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా అంజయ్య గౌడ్

నవతెలంగాణ-నర్మెట్ట



కాంగ్రెస్ నర్మెట మండల కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శిగా మచ్చు పహాడ్ గ్రామానికి చెందిన గొల్లపల్లి అంజయ్య గౌడ్, కు జనగామ కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. తమ నియామకానికి సహకరించిన డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డికి, మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, ఓబీసీసెల్ రాష్ట్రకార్యదర్శి పరిధుల యాదయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

అసెండ్ ఐటిఐలో ఫ్రెషర్ డే వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అసెండ్ ఐటిఐ హనుమకొండ కళాశాల నందు ఫ్రెషర్స్ పార్టీ-2025 సావిత్రి బాయిపూలే 194వ జయంతి, క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారాములు, వరంగల్ జిల్లా కన్వీనర్ చందర్ ,ట్రైనింగ్ ఆఫీసర్ అప్రెంటిస్ అడ్వైజర్ పొన్నాల వేణు,హైకోర్టు అడ్వకేట్,మహానగరంలో సమగ్ర జాతీయ తెలుగు దినపత్రిక ఎడిటర్ ఎర్రం శివశంకర్ అడ్వకేట్ గంధం శివ,లావిట్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ అసేండ్ ఐటిఐ కరస్పాండెంట్ జాగిలం రాజ్ కుమార్, సుజిత్ కుమార్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాలో ఇన్‌స్ట్రక్టర్స్ సృజన, సురేందర్‌రెడ్డి, ప్రశాంత్, అఖిల్, బాలస్వామి,మౌనిక, సుస్మిత, శ్రీనివాస్, సాగర్, వెంకటేష్, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బిట్స్ పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణంలో శనివారం తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త, స్ఫూర్తి ప్రదాత, సావిత్రిబాయి పూలే జయంతిని బిట్స్ పాఠశాల ప్రిన్సిపల్ యుగేందర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతీయ సామాజిక వ్యవస్థలో స్త్రీలు ఇంటి నుండి బయటకు రాకుండా వంటగదికి మాత్రమే పరిమితం అయిన రోజులలో ఆ వ్యవస్థను ఎదిరించి తన భర్త మహాత్మా జ్యోతిబా పూలే సహకారంతో చదువు నేర్చుకుని భారతదేశం మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా, ఈ సామాజిక వ్యవస్థలో బాలికలకు చదువు నేర్పే క్రమంలో ఎన్నో అవమానాలకు ఎదురు నిలబడి ఎంతో మంది మహిళల జీవితాల్లో అజ్ఞానాన్ని తొలగించి అక్షర వెలుగులు నింపారని గుర్తు చేశారు. ఆ మహనీయురాలు, భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారని తెలియజేశారు. వారు చేసిన అకృషి ఫలితంగానే ఇంతమంది మహిళా ఉపాధ్యాయు లను చూస్తున్నామన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులందరినీ శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



దేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక వివేర్స్ కాలనీలోని పాఠశాలలోని మహిళా ఉపాధ్యా యులను శుక్రవారం సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు జీ.కృష్ణవేణి అధ్యక్షత ఉపాధ్యాయినిలు రోజా, స్రవంతిలను లయన్స్‌క్లబ్ జనగామ మిలిని యం ఆధ్వరంలో క్లబ్ పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ శ్రీరాం శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుండి మంచి అలవాట్లు అలవర్చుకొని ఉపాధ్యాయుల మార్గదర్శనంలో మంచి ఉత్తములుగా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు లయన్ శ్రీరాం సంధ్యారాణి, దాసరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలకు కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబం





- చెరువు నిండుగా ఉంటే ఊరు చల్లగా ఉంటుంది
- 6 నెలల్లో కుందారం గ్రామానికి గోదావరి జలాలు
- సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో ఏడాదిలోనే పూర్తి చేస్తా

నవతెలంగాణ-లింగాలఘణపురం

అవినీతి అక్రమాలకు కేరాఫ్ కెసిఆర్ కుటుంబం అని ఈరోజు కల్వకుంట కుటుంబంలోని ప్రతి ఒక్కరు కేసులను ఎదుర్కొంటున్నారు. కల్వకుంట్ల కుటుంబ కబంధహస్తాల కింద రాష్ట్రాన్ని పెట్టుకొని రాష్ట్రంలోని వనరులను దోచుకుని అవినీతికి అక్రమాలకు పాల్పడ్డారు. పదేళ్ల అధికారంలో ఉండి విపరీతమైన దోపిడీకి పాల్పడి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నారుని దీనిని తీవ్ర స్థాయిలో తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలం లోని కుందారం గ్రామ అభివద్ధిపై గ్రామస్తులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, అభివద్ధి పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.....స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అబివద్ధే నా ధ్యేయం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 4 లక్షల 50 వేల చొప్పున 18 నుండి 20 లక్షల ఇండ్ల నిర్మాణం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కుందారం గ్రామంలో ఈ నెల చివరిలోగా 100 మంది అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. త్వరలో రేషన్ కార్డులు, పెండింగ్ లో ఉన్న పెన్షన్లను అందిస్తామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో పక్కా ఇళ్ల నిర్మాణం జరగలేదని, కనీసం ఇండ్ల నిర్మాణం చేపట్టాలనే ఆలోచన కూడా చేయలేదన్నారు. చెరువులు నిండుగా ఉంటే ఊరు చల్లగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. అప్పుడే పంటలు పండి రైతులు లాభపడతారని తెలిపారు. ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి ఎకరానికి సాగునీటి అందించే దిశగా కషి చేస్తుందని వెల్లడించారు. కుందారం గ్రామ చెరువు మీద నుండి కాలువ వెళ్తుందని, చెరువుకు తూము నిర్మించి రైతులు ఏడాదికి రెండు పంటలు పండించుకునే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. కుందారం గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరదిశగా కషి చేస్తానని హామీ ఇచ్చారు. కుందారం గ్రామంలో ఎంపీ ఫండ్స్ నుండి మహిళా కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మించడంతోపాటు హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీహాల్, గౌడ కమ్యూనిటీ హాల్స్ కు నిధులు మంజూరు ఇస్తానని తెలిపారు. 500 మీటర్ల సిసి రోడ్డుకు ప్రతిపాదన ఇస్తే త్వరలో మంజూరు ఇస్తానన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఏర్పడి ఏడాది కాలంలోనే రైతులకు, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు అన్నివిధాలా కషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతుందని, ఈ ఏడాదిలో ఆర్థిక పరమైన సంక్షోబాలు ఎన్ని ఎదురైనా అభివద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్తుందని అన్నారు.. దేశంలోనే ఎక్కడా లేని విధంగా 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం మాములు విషయం కాదని, ఇది ఒక్క తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం అయిందని వివరించారు. వ్యవసాయం చేసుకునే రైతులకు సంక్రాంతి లోగ రైతు భరోసా అందించనున్నట్లు అలాగే ఈ జనవరిలోనే వ్యవసాయ కూలీలకు 6వేల ఆర్థిక సహాయాన్ని కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.

అవినీతికి కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబం

అవినీతికి, అక్రమాలకు కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర స్థాయిల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబ కబంధహస్తాల కింద రాష్ట్రంలోని వనరుల దోచుకుని అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఈరోజు కల్వకుంట్ల కుటుంబంలోని ప్రతి ఒక్కరు కేసులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో అధికారంలో ఉండి విపరీతమైన తోపిడికి పాల్పడి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దీనిని తీవ్ర స్థాయిలో తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. నిజంగా నీతిమంతులే అయితే తెలంగాణ రాష్ట్రంలో ఒక్క కల్వకుంట్ల కుటుంబం పైనే ఎందుకు ఇన్ని అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ప్రశ్నించారు. 2014 ముందు వాళ్ళ ఆస్తులు ఎన్ని.... ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో తెలపాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలు, వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయో బయట పెట్టాలని సవాల్ విసిరారు.

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివద్ధిలో నా బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్యేగా నేను ఎంపిగా నా కూతురు ఎంపీ డా. కడియం కావ్య నియోజకవర్గ అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ ప్రజలందరికీ తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. నాతో పాటు కలిసికట్టుగా పనిచేసే, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలను అందించాలే తప్ప అవినీతికి పాల్పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, జిల్లా నాయకులు బిట్ల బాబు, మల్లారెడ్డి, దీలిప్ రెడ్డి, సంపత్ అనిల్, రమేష్, నాగరాజు నవీన్, అబ్బసాయిలు ,సుగుణ, రజిత, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ లింగాలఘనపురం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మండల శా ఖ అధ్యక్షులు తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, గౌరవ అతిథులుగా , మండల విద్యాధికారి పడాల విష్ణుమూర్తి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లిఖార్జున్, టీఎస్‌యూటీఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ స్టేట్ డైరెక్టర్ ఆకుల శ్రీనివాసరావు, టీఎస్ యూటీఎఫ్ ఎఫ్‌డబ్ల్యుఎఫ్‌జిల్లా కన్వీనర్ శ్రీ గూడెల్లి కష్ణ, ప్రధాన వక్తగా డాక్టర్ వరూధిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖలో విశిష్ట సేవలందిస్తున్న ఉపాధ్యాయురాలు పి.రజినీ దేవి ఎస్‌ఏ ఇంగ్లీష్ జెడ్పీహెచ్ఎస్ కళ్లెం, సిహెచ్. సమ్మక్క ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఎంపీపీఎస్ నెల్లుట్ల, చైతన్య పీజీటీ, టీఎస్ఎంఎస్ లింగాల ఘనపురం, యం.మార్త ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం జీడికల్, డి. లావణ్య ఎస్‌జీటీ ఎంపీపీఎస్ కుందారం, బి.స్వరూప రాణి ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ లింగాలఘనపురం ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రీబాయి పూలే కుల,లింగ వివక్షత, అస్పృశ్యతా అంటరానితనాన్ని , సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి మహిళా సాధికారత, మహిళ విద్యా , సామాజిక న్యాయం అవసరమని భావించి, ఆశయ సాధన కోసం జీవితాన్ని త్యాగం చేసిన స్ఫూర్తి ప్రదాత, సంఘసంస్కర్త అని అభివర్ణించారు. మహనీయ భారత తొలి మహిళా ఉపాధ్యాయినిగా, చిరస్మరణీయులనీ కొనియాడారు. సావిత్రి బాయి పూలే జయంతిని గత దశాబ్ద కాలంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేయగా, నేడు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమని అన్నారు.



మ మండల విద్యాధికారి పడాల విష్ణుమూర్తి మాట్లాడుతూ టీయస్ యూటిఎఫ్ గత పది సంవత్సరాలుగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుతుండను అభినందనీయమని కొనియాడా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సబిత, అభినయ, సుజల, కళావతి, యస్.రాణి, లక్ష్మి , జ్యోతిర్మయి మరియు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

కేవీపీఎస్ జిల్లా మహిళా కో-కన్వీనర్ ఎండి.హతియాబేగం



నవతెలంగాణ-లింగాలఘణపురం

భారత తొలి మహిళ ఉపాధ్యాయులు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని జనగామ జిల్లా కెవిపిఎస్ మహిళా కో-కన్వీనర్ ఎండి.హతియా బేగం అన్నారు. శుక్రవారం మండలం కళ్లెం గ్రామంలో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి 194వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎం డి హత్య సుల్తానా బేగం మాట్లాడుతూసావిత్రిబాయి పూలే తన భర్త సాంఘిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువు కొని తన తోటి మహిళలకు బాలికలకు చదువులు నేర్పించిన భారతదేశంలోని తొలి ఉపాధ్యాయురాలని బాల బాలికల పాఠశాలలు స్థాపించి ఆ కాలంలో బాలికల విద్యా అందించటం అంటే పెద్ద విప్లవం అన్నారు దీంతో సావిత్రిబాయి పూలేపై అనేక వేధింపులు భౌతిక దాడులు చేసిన ఆమె పట్టు విడక విద్యా ఉద్యమాన్ని కొనసాగించి అనేక మంది జీవితాల్లో విద్యా వెలుగులు నింపారని, సమాజంలో అనేక సమస్యలపై పోరాటం చేశారని వితంతువుల సమస్యలు బాల్యవివాహాలు అంటరానితనం వంటి సామాజిక సమస్యలపై గళం ఎత్తారని మూఢనమ్మకాల ను తరిమికొట్టారని ఆనాటి కాలంలో అనేక అవమానాలు అణిచివేతలు ఎదుర్కొన్నప్పటికీ తన లక్ష్యం నుండి వెనక్కి తగ్గలేదని అలాంటి మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన ఆమె భారతీయ మహిళలకు స్ఫూర్తిగా నిలిచారని ఆమె చేసిన కషి ఫలితంగా ఈరోజు భారతీయ మహిళలు అనేక రంగాల్లో ముందుకు వస్తున్నారని అదే స్ఫూర్తితో నేడు మహిళలు సామాజిక అనివేతలపై కూడా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు అదే సావిత్రిబాయికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో. దుక్కిపాటి మేరీ తిప్పారపు రోజా తిప్పారపు లక్ష్మి మబ్బు హైమ మబ్బు లీలావతి మబ్బు రోజా తాటిపాముల మహేశ్వరి సిరిగిరి నర్సమ్మ ముగ్గు ప్రభ తిప్పారపు ఉమా తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

రోగులకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి

కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోస్టర్ ప్లాన్ ప్రకారం అన్ని ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో వైద్యులు సమాయానుగుణంగా అందుబాటులో ఉండాలని, వైద్య సేవల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని, వైద్యులు, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని నిత్యం పర్యవేక్షించాలని, సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్దేశిత లక్ష్యాల వారీగా సాధారణ ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాలని, సాధారణ ప్రసవాల పట్ల ప్రత్యేక దష్టి సారించాలని, వైద్యాధికారులు పనితీరును మెరుగుపరచాలని సూచించారు.సబ్ సెంటర్ సిబ్బంది, వైద్యులతో ప్రతి పదిహేను రోజులకోసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, ఎన్సీడీ కేసుల్లో స్క్రీనింగ్ పూర్తిచేసి, జనవరి 25 లోగా తుది నివేదికను సమర్పించాలని, ఎన్టీఈపీ కేసుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ప్రగతి సాధించాలని, ప్రత్యేక అధికారిని పీఓగా నియమించాలని ఆదేశించారు. ఆర్బీఎస్కేల ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, ఆర్థోపెడిక్, పిడియాట్రీషియన్ కేసులపై మొదటి ప్రాధాన్యతగా శ్రద్ధ వహించాలని, రక్త నమూనా పరీక్షలను ఎక్కువగా పెంచాలని, ఔషధాల నిల్వలు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, సూపరింటెండెంట్ లు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రామింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పివిఆర్ పాఠశాలలో మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం

నవతెలంగాణ-లింగాలఘణపురం

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మండలం లోని వనపర్తి గ్రామ సమీపంలోని పివిఆర్ పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ శ్రీలతరెడ్డి, ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులు పప్పు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీకై రైతన్నల ఎదురు చూపు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన రూ.2లక్షల రుణమాఫీని ఏకకాలంలో అమలు చేస్తామని తెలిపి నేటికి అమలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే గతంలో వ్యవసాయం అంటే పండు గ అనే రోజులు ఉండేవి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు అష్టకష్టాల పాలవుతున్నారనేది ప్రత్యక్షంగా కనిపిస్తుంది. భూమాతనే నమ్ముకొని బతుకుబండిని లాగేస్తున్న వ్యవసాయ కుటుంబాలు రుణమాఫీ కాకపోవడంతో ఆవేదనకు గురవుతున్నారు. మండలంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు, పంజాబ్‌నేషనల్ బ్యాంకు, పాలకుర్తి రైతు సేవా సహకార సంఘం, ప్రాథమిక సహకార సంఘం తదితర బ్యాంకుల్లో 6514 మంది రైతులకు రూ.47 కోట్ల 60 లక్షల 77 వేల 492 రుణమాఫీ అయిందని పలువురు రైతులు తెలుపుతున్నారు. ఇకను 5452 మంది రైతులకు రూ.69 కోట్ల 23 లక్షల 67 వేల 895 రుణమాఫీ కావాల్సి ఉందని సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిసంవత్సరం దాటుతున్నప్పటికి రుణమాఫీ విషయంలో ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

దుంపతండా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : లకావత్ జిబులాల్, రైతు



గతంలో వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం బ్యాంకులో రూ.95 వేలు రుణమాఫీ తీసుకున్నాను. ప్రస్తుతం రూ.లక్ష 4 వేలు అయింది. నాభార్య పేరు రూ.90 వేలు అప్పు తీసుకున్న. రెగ్యులర్‌గా లోన్ రెన్యూవల్ చేస్తున్ననూ రుణమాఫీకాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం రుణమాఫీ చేసి కుటుంబాన్ని ఆదుకోవాలి.

ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి : ఎదునూరి మదార్, జిల్లా ప్రజాసంఘాల నాయకులు



రైతు కుటుంబాల్లో వారి వ్యవసాయ పెట్టుబడుల కోసం రూ. 1లక్ష రుణం తీసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి రుణమాఫీ చేయలేదు. ప్రభుత్వాలు రుణమాఫీ చేసే ఆలోచనలోఉండగా ఇప్పటికే రైతుల అప్పులు రెట్టింపు అయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు రుణమాఫీపై కాలయాపన చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం నుండి దాటవేసే ప్రయత్నాలు చేస్తుంది. రుణమాఫీ విషయంలో కాలయాపన కట్టి వేసి ఇప్పటికైనా రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం జనవరి 04, 2025
www.navatelangana.com



ఆంగ్ల భాషా పరిజ్ఞానం భవిష్యత్తుకు తోడ్పడుతుంది

ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-తొర్రూరు

ఆంగ్ల భాష పరిజ్ఞానం, భాషపై మక్కువ పెంచుకోవడం వలన భవిష్యత్తులో విద్య ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని తొర్రూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల స్థాయి ఇంగ్లీషు ఒలంపియాడ్ ప్రతిభ పోటీ పరీక్ష లు, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ పోటీలలో విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచారన్నారు. ఈపోటీలలో తొర్రూరు హైస్కూల్‌లకు చెందిన నమిత ప్రథమ స్థానం, నాంచారిమడూరు జయంతి కాలనీకి చెందిన విష్ణువర్ధన్ ద్వితీయ స్థానం సాధించారు. అసోసియేషన్ బాధ్యులు కన్వీనర్ వీరేశం, కో-కన్వీనర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు కేదారి, యాదవరెడ్డి, సోమనాథరాజు, తనూజ, కుమారస్వామి, బ్రహ్మానందరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

6, 7 తేదీల్లో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

నవతెలంగాణ-తొర్రూరు

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ జనవరి 6, 7 తేదీలలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించబడుతుందని నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్ తెలిపారు. నిర్వహించే క్రీడలు యువకులకు, వాలీబాల్, గ్రూప్ రన్నింగ్, షెటిల్ సింగిల్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, క్రీడాకారుల వయస్సు 18 నుండి 29 వయసు గల యువతీయువకులు పాల్గొనవచ్చని తెలిపారు .కావున తొర్రూరు మండల పరిధిలో ఆసక్తిగల యువతీయువకులు పాల్గొనవచ్చునని, గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్, మెడల్స్, మెమోంటోను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. క్రీడాకారులు ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవడానికి బానోతు వీరన్ననాయక్ 9959871432, లునావత్ అఖిల్ 9652869215 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం..

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మవరపు వెంకన్న

నవతెలంగాణ -మరిపెడ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మవరపు వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు భూక్యా లింగంనాయక్ అధ్వర్యంలో జరిగింది. సంస్థాగత ఎన్నికల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల పరిశీలకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్నలు పాల్గొన్నారు. మండల ఎన్నికల అధికారి బానోతు శ్రీనుతో కలిసి మండల అధ్యక్ష పదవి కోసం అభ్యర్థనలు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలుపరచలేక, మోసపూరిత మాటలు చెప్పి రోజు రోజు పబ్బం గడుపుతూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుపరిచి, సంస్థాగత ఎన్నికల్లో ఓటు అడగాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి హుస్సేన్, జగన్, పులి శ్రీనివాస్, పాల్వాయి భాస్కర్, మమత, నాగరాజు, భూక్యా అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి వర్గం నుండి తొలగించాలి



నవతెలంగాణ-గార్ల:

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ను మంత్రివర్గం నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డిలు డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్ నుండి పట్టణ పురవీధుల్లో అమిత్ షా వ్యాఖ్యలు నిరసిస్తూ జైభీమ్, జై సంవిధన్, అభియాన్ ర్యాలీ ప్రదర్శన నను కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు బి.హతీరాం, జి.రాంసింగ్, బి.నాగేశ్వరరావు, చిలకబాబు, నేతగాని నాగేశ్వరరావు,ె క.శ్రీనివాస్,ె క.కుమార్ గౌడ్, యాకూబ్‌పాషా, జి.శ్రీను, బి.అశోక్, బి.సురేష్, జి.లెనిన్ తదితరులు ఉన్నారు.

ఇంగ్లీష్ నైపుణ్యతలో ఎల్టా కృషి అభినందనీయం

సీఐ రాజకుమార్ గౌడ్



నవతెలంగాణ -మరిపెడ

విద్యార్థులకు ఇంగ్లీషులో నైపుణ్యత పెంచడంలో ఎల్టా కృషి అభినందనీయమని మరిపెడ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ అన్నారు. మరిపెడ హైస్కూల్‌లో ఎల్టా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బయగాని రామ్మోహన్, మరిపెడ మండల కన్వీనర్ మంగుల ఆధ్వర్యంలో తెలంగాణ ఇంగ్లీషు ఒలంపియాడ్ ఎలెక్యూషన్ మండల స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఆ తర్వాత ఎల్టా ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు దేవుల, నెహ్రూ, మారెడ్డి, లింగ నాయక్, మల్లన్న, ప్రవీణ్, న్యాయ నిర్ణేతగా శ్రీశైలం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించిన బిల్లులను వెంటనే విడుదల చేసి పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే ప్రకటించాలని జిల్లా కౌన్సిలర్ పి.యాదగిరి, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎం.రాజు కోరినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డైరీ క్యాలెండర్‌ను ఎంఈఓ రామదాస్, ఇన్‌ఛార్జ్ హెడ్మాస్టర్ జలగం శ్రీనివాస్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంలో డీటీఎఫ్ పాత్ర కచ్చితంగా పోషిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డీటీఎఫ్ సభ్యులు పి.రవీందర్, డి.రమేష్, రాజశేఖర్ ఎం.సుధాకర్, అమర్, సంజీవరావు, పుష్పనీలా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్



పదవతరగతి ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యాశాఖ జిల్లా అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి కోరారు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినివిద్యార్థులకు సుమారు రూ.పదివేల విలువైన ఆల్ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ రూరల్ డెవలప్ మెంట్ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి చొరవ తో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 10వతరగతి వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ ఎం.శ్రీరాములు ఎంఈఓ వెంకటే శ్వరరావు, దాత రాయపాటి కరుణాకర్‌రెడ్డి, స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య పాఠశాల ఉపాధ్యాయులు, గిరిజ సంజీవ, సునీత, రహమాన్‌లు పాల్గొన్నారు.

సావిత్రి బాయిపూలే ఆశయసాధన కొరకు కృషి చేయాలి









నవతెలంగాణ-గార్ల:

మహిళలకు విద్యా అవసరమని భావించి తన భర్త జ్యోతి రావు పూలే సహకారంతో ఎన్నో ఆటంకాలను అధిగమించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా నిలిచిన సావిత్రి బాయిపూలే ఆశయసాధనకొరకు కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్ అన్నారు. సంఘసంస్కర్త మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే జయంతిని గిరిజన సంఘం అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయిపూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎం.శాంతి కుమార్, నరేష్, సందీప్, కబీర్,తదితరులు ఉన్నారు.

జూనియర్ కళాశాలలో

సావిత్రి బాయిపూలే జయంతిని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రి బాయిపూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి, అధ్యాపకురాలు సుజాత, సంధ్య స్రవంతి లను శాలువతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు జోగ్యనాయక్, సత్యనారాయణ, సోమన్న, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో

జడ్పీఎస్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయిపూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు మంజుల, రజని, అశ్వినిలను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో హెచ్ ఎం.సుందర్‌కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ అధ్వర్యంలో

సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను మండలంలోని మద్దివంచ ప్రభుత్వ పాఠశాలలో పీడీఎస్‌యూ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రి బాయిపూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అసంఘం మండల కార్యదర్శి ఎం.మహేష్ కుమార్, నాయకులు పవన్, సంజన తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్:

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిరాలు సావిత్రిబాయి పూలేకు మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు సావిత్రిబాయి విగ్రహం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న , సీపీఐ(ఎం) ఫ్లోర్ లీడర్ సోమయ్య, డీఈ ఉపేందర్, కౌన్సిలర్ బానోత్ హరిసింగ్, కో-ఆప్షన్ నిమ్మల శ్రీనివాస్ మార్నేని రఘు , మార్నేని కిరణ్, మేనేజర్ శ్రీధర్, ఆర్ఐ కిషోర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, హెల్త్ అసిస్టెంట్ లత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు:

సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధి కోసం, మహిళల చదువు కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త అని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం తొర్రూరు ఉన్నత పాఠశాలలో మాత సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తనుజ, ఉపేందర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, కృష్ణ, యాకూబ్ అలీ, కరుణాకర్‌రెడ్డి, స్వర్ణలత, కవిత, రాధాదేవి, ఉమాదేవి, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కురవి:

చదువులతల్లి సావిత్రిబాయి పూలె జయంతిని ఎంపీపీఎస్ ఖాసీంతండాలో ప్రధానోపాధ్యాయులు పోలోజు మంజుల శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా బాలికల విద్య కొరకు కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో సామాజిక కార్యకర్త బి.వినోద్, బద్రు, కుమార్, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు:

మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మాతా సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు మండల ప్రధాన కార్యదర్శి మేడ వసంత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘ జాతీయ ఉపాధ్యక్షులు పొర్సంది రామయ్య హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బాలికల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న, మండల అధ్యక్షులు చుంచా బాలయ్య ఉపాధ్యాయులు ఎ.సునీత, బి.ఉమారాణి, టి.సునీత, ఆర్.జయ, పి.రాజ్యలక్ష్మి, ఎ.శ్రీలత, కె.సుమలత, డి.పుష్పనీలా, వై.కళ్యాణి, తిరుపతిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బేతంచెర్ల పాఠశాలలో ..

మండలంలోని మాచర్ల గ్రామంలోని బేతంచెర్ల పాఠశాలలో జీపీఎస్ బేతంచర్ల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ముయ్య బోయిన వెంకన్న, రేగ సాంబయ్య, అంగన్‌వాడీ ఆయా కొట్టెం, పూలమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాలలో..

మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాలలో శుక్రవారం ఘనంగా భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సందర్భంగా స్థానిక పాఠశాలలోని ఉపాధ్యాయులను యాక లక్ష్మి సులోచన పి.ప్రమీల, సంధ్యారాణి, సంధ్యారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సదాశివ, ఎం.శరత్‌బాబు జి.శ్రీనివాస్, డి.అనిల్ కుమార్, గుర్రాలవెంకటేశ్వర్లు, గుమ్మడి వెంకటేశ్వర్లు, లచ్చయ్యలు పాల్గొన్నారు

కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో శుక్రవారం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బయ్యారం:

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ ఆదేశానుసారం తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కత్తి రాధాకృష్ణ, గండు సురేష్, కుమార్, కీర్తి ఉదయ, కోదుమూరి సురేష్‌లు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో

దేశంలోని అట్టడుగు వర్గాలకు అక్షర జ్ఞానాన్ని పెంపొందిచడానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మండల కేందంలోని వారి విగ్రహాలకు బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగోతు శ్రీకాంత్ నాయక్, మండల నాయకులు ఏనుగుల ఐలయ్య, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, రేఖ యాకయ్య, వీరబాబు, దేవోజీ, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆమె గురించి, ఆమె చేసిన సేవల గురించి అనేక విషయాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో కె.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్:

మహిళలంటే వంటింటికి పిల్లలనుకునే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించుకునే ఆ రోజుల్లో ఎన్నో అవమానాలను భరించి విద్యతోనే మహిళలకు విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన తన జీవిత భాగస్వామి జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ మహిళలకు విద్యను నేర్పిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని జ్యోతిరావు సావిత్రిబాయి పూలే విగ్రహ కమిటీ చైర్మన్ తలారి అశోక్ అన్నారు. శుక్రవారం తొర్రూరు మండలం హరిపిరాల ప్రభుత్వ పాఠశాలలో జ్యోతిరావు సావిత్రిబాయి పూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి విద్యార్థినివిద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవీ రావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం దర్గయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, మాజీ అధ్యక్షులు చెవిటి సధాకర్, గ్రామ ప్రముఖులు వల్లపు నారాయణ, రావుల కిషన్‌రెడ్డి, రణధీర్‌రెడ్డి, గద్దల వెంకటేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో బాలికలు బాగా చదువుకోవాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు. స్థానిక మానుకోట జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని నిర్వహించారు. వికాస్ జూనియర్ కళాశాలలో కూడా వేడుకలు నిర్వహించారు. గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలని, భారతదేశంలోని వేల సంవత్సరాలుగా విద్యకు దూరంగా ఉన్న మహిళల చైతన్య కోసం, విద్య కోసం, సామాజిక మార్పు కోసం తన జీవితమంతా త్యాగం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసయ్య, కేవీపీఎస్ నాయకులు రామ్మూర్తి, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు మనోహర్ చౌహాన్, ఉపాధ్యాయ బృందం టి.సుగుణ, బి.జయ, ఎం.జయ, శారద, ఎస్.వీరస్వామి, ఎం.అనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అరగకుటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ తెలిపారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బండి శ్రీనివాస్, ప్రకాష్ బాబు, కవిరాజు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, సుధాకర్, బాబు, మహేందర్, శ్రీనివాస్, రఘురాం, సతీష్, యాకన్న, సుభాష్ అధ్యాపకేతర బృందం లక్ష్మణ్, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్

నవతెలంగాణ-పెద్దవంగర:

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సీనియర్ లయన్ మెంబర్ కోటయ్య జన్మదిన పురస్కరించుకుని పాఠశాల పదో తరగతి విద్యార్థులకు రూ. 15 వేల విలువచేసే ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చేయూతను అందించడం హర్షణీయమన్నారు. ఈకార్యక్రమంలో కోశాధికారి బోనగిరి శంకర్, లయన్ మెంబర్ వేణుమాధవ్, పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్, రత్నం, శ్రీనివాస్, శ్రీను, సింహాద్రి, సురేందర్, నరసింహారావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం

ఎఐసీటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

దేశంలో ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 44 కార్మికుల హక్కులను హరించి వేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్ లుగా మార్చిందని అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసీటీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ ఆరోపించారు. కేసముద్రం మండలం అమీనాపురంలో శుక్రవారం ఎఐసీటీయూ జిల్లా ప్రథమ మహాసభలు ఎఐసీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎఐసీటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సంఘం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలను చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఎఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు సింగాతి సాంబయ్య, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య, ఎఐసీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోతు బిచ్యానాయక్, యుఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి తిరుపతి, జిల్లా నాయకుడు వీరబాబు, ఎం.సందీప్, శివనాగుల శ్రీను, బానోతు లాలు, గుగులోత్ కిషన్, ఇరుపు ప్రియాంక, ఎ.స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న అన్నారు శుక్రవారం మండలంలోని సోమవారం కుంట తండా లో రైతులు పండించిన ధాన్యాన్ని నెల 25 రోజులు గడిచిన నాటి నుండి నేటి వరకు వరకు ధాన్యం కొనుగోలు చేయకుండా వడ్లు కాంటా కాకపోగా రోడ్డుపైన ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులతో వారి సమస్యల గురించి మాట్లాడినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ సక్రమంగా చేయకుండా, రైతులు పండించిన వరి పంటకు బోనస్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం బోనస్ డబ్బులు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని లేనిఎడల అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం తొర్రూర్ డివిజన్ నాయకులు జాటోతు భిక్షపతి, అషోద యాకూబ్, గజ్జల వీరన్న, భూక్య మంజ, సేవ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పృథ్వీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లింగయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి పృథ్వీ యూత్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో యూత్ బాధ్యులు ముత్యం శ్రీనివాస్, అమ్మరాజు భాస్కర్, పుల్లూరి రాజు, బత్తుల రమేష్, గోపగాని అశోక్, పబ్బతి ఉపేందర్, ప్రవీణ్ సుధాకర్ సైదులు, రమేష్ అనిల్‌లు పాల్గొన్నారు.



బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్నగౌడ్

నవతెలంగాణ-రాయపర్తి:

బహుజన చక్రవర్తి సర్వాయిపాపన్నగౌడ్ అని ఎస్ఆర్ఎస్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతకు కృషి చేసిన మహానేత సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. నైజాం నవాబ్‌లను, ఢిల్లీ సుల్తాన్‌లను గడగడలాడించిన వీరుడు అని వ్యాఖ్యానించారు. అయినా చరిత్రను భావితరాలకు తెలుపవలసిన బాధ్యత ఎంతైనా ఉందని హితబోధ చేశారు. రానున్న రోజుల్లో సర్వాయి పాపన్నగౌడ్ వీరగాథను పల్లెపల్లెలో ప్రచారం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గౌడ సోదరులు ప్రతిరోజు అత్యంత ప్రమాదకరమైన కల్లు గీత కార్మిక వృత్తి చేస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు తగిన సహాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధానకార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి సంతోష్‌గౌడ్, నాయకులు ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, బిర్లా వెంకట్‌రెడ్డి, లేతాకుల మధుకర్‌రెడ్డి, లేతాకుల సుధాకర్‌రెడ్డి, కోల సంపత్, బైరు యాకయ్య కోళ్ల కొమురయ్య, జలగం శ్రీను, కోల అనిల్ తదితరులు పాల్గొన్నారు..

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి చే టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా క్యాలెండర్ ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులందరూ నూతన సంవత్స రంలో బాధ్యతగా పనిచేసి వరంగల్ జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపించాలని, జిల్లాను, రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని, జిల్లాలోని ఉద్యోగు లందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండా లని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదా నందం, సహా అధ్యక్షులు హేమానాయక్, ఉపా ధ్యక్షులు దుర్గారావు, ఇంద్రసేనారెడ్డి, రాజు, రమా దేవి, సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్, కార్య దర్శి మధుచంద్ర, కోశాధికారి శ్రీనివాస్ తదితర నాయ కులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలావరంగల్ తూర్పుకోట ప్రధాన రహదారి వాకింగ్ గ్రౌండ్ నుండి హనుమాన్ సెంటర్ వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులలో నాణ్యత పాటించాలని 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో 30ఎంఎం అనుమతి పొందిన రోడ్డును 40ఎంఎంగా మార్చి భవిష్యత్తులో మళ్లీ పాడవకుండా మంచి రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. కాబట్టి సంబంధిత కాంట్రాక్టర్ పనులలో నాణ్యత పాటించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బోయిన దూడయ్య నాయకులు సంగారబోయిన చందర్, బెడిద వీరన్న, శివబోయిన గిరి, ఆరాసం రాంబాబు, బండారి శ్రీనివాస్, కేశవరాజు, శ్రీనివాస్, రాజమల్లు, ప్రతాప్, కరుణాకర్, రాజమల్లు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎస్‌కె.గుడియా

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ పరిధి ఆరేపల్లి లోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఎస్ కే గుడియా జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం తూముగంటి వెంకన్న పిడి పూజారి అశోక్ బాబు మాట్లా డుతూ గత నెల 7నుండి 9వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన అండర్ - 17 రాష్ట్రస్థాయి పోటీలలో తమ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎస్ కే గుడియా అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 5నుండి 9వరకు మహారాష్ట్రలో జరుగుతున్న జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఎస్కే గుడియను హెచ్ఎం వెంకన్న పిడి అశోక్ బాబు స్థానిక కార్పొరేటర్ జన్ను షీబారాణి - అనిల్, ఏఎంసీ చైర్మన్ సరోజన స్థానిక నాయకులు బుద్దె పెద్దన, తదితరులు అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు వరంగంటి సంపత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఆస్తి నష్టం...

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఆస్తి నష్టం జరిగిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.ఇదే గ్రామానికి చెంది న గుంటిరవి-లక్ష్మీ దంపతులు రోజువారి మాదిరిగానే శుక్రవారం ఉదయం తమ ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఇంట్లోనిల్వ ఉంచిన రూ.4లక్షల70వేలనగదు, 4 తులాల బంగారం, దుస్తులు, ఫర్నిచర్, ఇతర వస్తు సామాగ్రి లు కాలి బూడిదయ్యాయి. బాధితుడు రవి చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధితుడు రవి కోరాడు.

కల్లుగీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని సోమారం గ్రామానికి చెందిన గడ్డం వెంకట్ నారాయణ శు క్రవారం తాడిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాళ్లు జారి కింద పడటం తో చాతి భాగం, నడుము భాగంలో తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు అతనిని వెంటనే వరంగల్ గార్డియన్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు. బాధితుడు గడ్డం వెంకట నారాయణను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం, జిల్లా ఉపాధ్యక్షులు బాల్య వెంకట రాజు, సొసైటీ కార్యదర్శి గడ్డం పరశురాములు, జామల్లపురం గ్రామ గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బాల్య రవి, గడ్డంచంద్రమౌళి,అంజయ్య, గడ్డం రఘుమోహన్ తదితరులు పరామర్శించారు.

కిట్స్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

నవతెలంగాణ-హసన్‌పర్తి

డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (నెట్‌వర్క్స్-సిఎస్ఎన్), కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఆధ్వర్యంలో ల్యాబ్ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో జరిగిన "డేటా స్ట్రక్చర్స్ త్రూ సి"పై రెండు వారాల ఆఫ్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యఫ్‌డిపి) ప్రారంభోత్సవ వేడుకను విజయవంతంగా నిర్వహించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఇది జనవరి 2 నుండి 11 వరకు నిర్వహించబడుతుందని, సిఎస్ఎన్ ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ వి.శంకర్‌తో కలిసి డాక్టర్ కె.వేణు మాధవ్ డీన్ అకడమిక్ అఫైర్స్ ద్వారా ఎఫ్‌డీపీని ప్రారంభించారు. ఈ ప్రోగ్రామ్ యొక్క లక్ష్యం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో ప్రాథమిక అంశాలు, కంప్యూటరేతర సైన్స్ స్ట్రీమ్‌ల అధ్యాపకుల బోధనా పద్ధతులు,విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి రూపొందించబడిందని, వాటిలో ఒకదానిని సమర్థవంతంగా బోధించడానికి అత్యాధునిక సాంకేతికతలతో వారికి సన్నద్ధం చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిపి కోఆర్డినేటర్లు, సిఎస్ఎన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.బి.శ్రీధర్ మూర్తి, డా.బి.వి.ప్రణయ్ కుమార్, డా.వి.చంద్రశేఖర్ రావు, డా.ఎస్.వెంకట్రాములు, డా.వి.స్వాతి, డీన్‌లు, అధిపతులు, అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.



హమాలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దామెర కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెను శుక్రవారం దామెర కృష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం జనవరి 1, 2024 నుండి కొత్త రేట్ల ఒప్పందం జరగవలసి ఉందన్నారు. చర్చలు జరిపి కూలీ రెట్లు పెంచిన ప్రభుత్వం సంబంధిత గెజిట్ ప్రభుత్వ జీవోను విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో గత్యంతరం లేక కార్మికులు నిరవధిక సమ్మెకు దిగవలసిన పరిస్థితి ఏర్పడిందని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాకు రూ. 26నుండి 35కు పెంచాలని, 350 కేజీల బెల్స్ బండల్ కు ఒకటికి ఎగుమతి దిగుమతికి రూ.200 కి పెంచాలన్నారు. దసరా పండగ సభ్యంగా ఇచ్చే స్వీట్స్ కు రూ. 800 నుండి 1200కు పెంచాలన్నారు. హమాలీ కార్మికులకు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవనబోయిన రాంబాబు, గంద్రకోట చంద్రమౌళి, కుక్కల రాజు, బండి లింగమూర్తి, సల్ల బక్కయ్య, గుండపు కుమార్, అబ్బరబోయిన కుమార్, అనిల్, పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు







నవతెలంగాణ-కాశిబుగ్గ

అణగారిన బహుజన సమాజానికి అక్షరాలు నేర్పిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వనజలత మాట్లాడుతూ సాంఘిక విప్లవకారిణి సావిత్రిబాయి వేసిన ప్రభావం విలువైనది అన్నారు. ఈరోజు లక్షలాది మంది అమ్మాయిలు చదువు ద్వారా తమ జీవితాలను మార్చుకున్నారంటే అందుకు కారణం సావిత్రిబాయి నాడు ప్రారంభించిన విద్య ఉద్యమమే కారణమన్నారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు వనజలత, ప్రవీణ లను విద్యార్థులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బద్రు నాయక్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన భారతి హైస్కూల్‌లో....

లేబర్ కాలనీలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని ప్రముఖ సంఘ సంస్కర్తలలో సావిత్రిబాయి పూలే ఒకరని అన్నారు. చదువు విలువను కనుగొన్న సావిత్రిబాయి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిందన్నారు. విద్య ద్వారా అంది వచ్చిన చైతన్యంతో సావిత్రిబాయి అప్పటి సమాజంలోని దురాచారాల మీద పోరాడిందన్నారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, రిజ్వాన, అనూష, రాజశేఖర్, నాగరాజు, రత్నం పాల్గొన్నారు.

యాకుపుర రెసిడెన్షియల్ పాఠశాలలో..

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని యాకుపుర రెసిడెన్షియల్ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలను పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ బాలికల విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ కాంగ్రెస్ నాయకులు బాషిపాక సదానందం, సందెల లాజర్, శ్రీనివాస్, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ వైస్ ప్రిన్సిపాల్ మధు ఉపాధ్యాయులు భవాని, రాజమణి, శిరీష, సరళ, ప్రియాంక, రాజేశ్వరి, రమా రాణి, సమ్మక్క మహేశ్వరి కష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు కమల్, రామకష్ణ, శారద, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : భారతీయ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు.మండల కేంద్రం లోని స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి జన్మదిన పురస్కరించుకొని జా తీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులందరినీ శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జి. లింగారెడ్డి మాట్లా డుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళా ఉపాధ్యాయులంతా బడుగు బలహీన వర్గాల బాలికల విద్య కై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్ఎం వెంకటరమణరెడ్డి, మరియు కేజీబీవి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నజియాసల్మా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.అలాగే మం డలంలోని చింతనెక్కొండలో గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అ ధ్యక్షులు గటిక మల్లయ్య, అన్నారం షరీఫ్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు సోమేశ్వర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నెక్కొండ : అణగారిన వర్గాల కోసం, మహిళల అక్షరాస్యతకై జీవన పర్యంతం పోరాడిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా మహిళా సాధికారత కోసం మరింత కృషి జరగాల్సిన అవసరం ఉందని అప్పలరావుపేట హైస్కూల్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో ని మహిళా ఉపాధ్యాయులు గీత భూలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శోభారాణిలను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలు అని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇప్పటికీ వారి పైన దాడులు, ప్రతీకార చర్యలు జరుగుతున్నాయన్నారు. వీటిని నిరోధించినప్పుడే పూలే ఆశయాలు ఆచరణలో నెరవేరుతాయన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత , యాకయ్య, భూలక్ష్మి వెంకట్రాజం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామంలో సావిత్రిబాయి పూలే జయం తి సందర్భంగా ఘనంగా ఆమె జయంతి వేడుకలకు నిర్వహించారు ఇల్లంద ప్రభు త్వ పాఠశాల వజ్రోత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేశ మొదటి మహిళ ఉపాధ్యా యురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే194వ జయంతి సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తిస్తూ ప్రభుత్వాలు వారి పుట్టినరోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందదాయకం అని పాఠశాల వజ్రోత్సవ ఆహ్వానం కమిటీ సభ్యులు కొనియాడారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక, ప్రైవేటు పాఠశాలలైన మా బడి, కాకతీయ పాఠశాలతో పాటు అంగన్వాడీ కేంద్రాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వజ్రోత్సవ కమిటీ సభ్యులు మోడెం కుమారస్వామి, రాయపురపు కుమారస్వామి, ఎద్దు సత్యం,పోశాల వెంకన్న, నాంపల్లి యాకయ్య, పోశాల సురేష్, పెందోట మహంత్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో భారత మొదటి మహి ళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. మహిళ ఉపాధ్యాయ దినోత్సవం మీ పురస్కరించుకొని భోజన విరామ సమయంలో మండల పీఆర్టి యు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంతో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుక లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ వసంత, సీనియర్ ఉపాధ్యాయురాలు పద్మజ, శోభారాణి, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు నాగిరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గౌని చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కడివండి వెంకట రామ నరసయ్య, చిట్టిరెడ్డి తిరుపతిరెడ్డి, శ్రీధర్ బాబు, ఈశ్వర్, బద్రీనాథ్, రవీందర్, ఉపాధ్యాయ బందం తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో గల అంబేద్కర్ సెంటర్లో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం ఎంతో ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం సాధించడమే సావిత్రిబాయి పూలేకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. రెండు వేల సంవత్సరాల క్రితం అగ్రవర్ణాలు ఏర్పాటు చేసుకున్న మనుస్మతి రాజ్యాంగం ప్రకారం బీసీలను శుద్రులుగా ప్రకటించి దళితులను పంచమ వర్ణంగా సష్టించి బ్రాహ్మణ రాజ్యాంగం బీసీల వత్తులకు కులాల పేర్లు ప్రకటించి భూమికి, చదువుకు, ఉద్యోగాలకు, వ్యాపారాలకు దూరం చేయడంతో పాటు దళితులను అంటరాని వారిగా ఊరికి అవతల నెట్టేసి గుడికి, బడికి దూరంగా ఉంచినందుననే అగ్రవర్ణ వ్యవస్థను ఢీకొట్టాలని విద్య లేకనే వివేకం లేనిది వివేకం లేక జ్ఞానం లేదని భావించి అగ్రవర్ణాల మహిళలకు కూడా చదువు నిరాకరించిన మనువాద రాజ్యాంగాన్ని ఎదిరించి తన భర్త జ్యోతిరావు పూలే ద్వారా చదువు నేర్చుకుని దళిత బీసి మహిళలకు 57 పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. నేడు అమ్మాయిలు చదువుకుంటున్నారన్న, మహిళ లు ఉద్యోగాలు చేస్తున్నారన్న సావిత్రిబాయి పూలే చేసిన కృషియే కారణమన్నారు. స్వతంత్రం తర్వాత గణతంత్ర రాజ్యంగా రాజ్యాంగం రూపొందించుకున్నారు ఇప్పుడు అధికారంలో ఉన్న మనువాద రాజ్యాంగం వారసులే అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం రద్దు చేయాలని తీవ్ర కృషి చేస్తున్నారని అన్నారు. బీసీలు గమనించకుండా మతాన్ని దేవుళ్లను మన ముందుకు తెస్తూ హిందూ మతానికి ప్రమాదం ఏర్పడిందని చెబుతూ బీసీలతో మైండ్ గేమ్ ఆడుతూ బీసీలు కడుతున్న పన్నులను ఎవడబ్బ సొమ్ము అని ఆదాని, అంబానీలతో సహా 70 మంది కార్పొరేట్లకు 15 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేస్తారని అన్నారు. ఆరు శాతం లేని అగ్రకులాలకే 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న మోడీ బీసీ కులాల లెక్క ఎందుకు తీయడం లేదని ప్రశ్నించారు. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసి బీసీలకు రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థల్లో అసెంబ్లీలో పార్లమెంటులో విద్య వైద్యం ఉపాధి రంగాలలో ఎవరి వాటా వారికి ఇవ్వాలని హిందూ మతంలోని బీసీల హక్కులను బిజెపి నెరవేరుస్తేనే హిందువులంతా సమానమనే దానికి విలువ ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించబోమని కుల జనగణ చేసిన తర్వాత కూడా బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీల హక్కుల కోసం వెన్నుదన్నుగా ఉండటానికి సిపిఐ పార్టీ ఒక్కటే ముందుకు వచ్చిందన్నారు మిగతా పార్టీలు బీసీల గురించి ముందుకు రాకపోతే రాబోయే ఎన్నికల్లో బీసీలంతా అగ్రకులాల పార్టీలను ఓడించి రాజ్యాధికారం చేతికించుకోవడమే సావిత్రిబాయి పూలే కు మనం ఇచ్చే ఘనమైన నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్, రైతు కూల సంఘం నాయకులు వీరాచారి, బుస కుమారస్వామి, ఎం సిపిఐ యు మండల కార్యదర్శి దామా సాంబయ్య, కనకం కోర్ను, మేడిపల్లి ఐలయ్య, కోలా లింగయ్య, పొన్నాల మైపాల్, ఆంజనేయులు, శ్రీహరి, మేరకుర్తి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరి కొరకు నిరంతరం పోరాడుదాం

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వేల్పుల సారంగపాణి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సి పల్ సంఘం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యేసురత్నం, రాష్ట్ర కార్యద ర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరైనారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సి పల్ సంస్థలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంత వరకు పనిచేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల వేతనాలు అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ జాతీయ పండుగ సెలవులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ లో కార్మికులకు ఇప్పటివరకు కూడా గుర్తింపు కార్డులు ఇవ్వక పోవడం అత్యంత దారుణం అని మండిపడ్డారు.

కార్మికులందరికీ మున్సిపల్‌సంస్థ నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా బడ్జె ట్ కేటాయించి ట్రెజరీ ద్వా రా వేతనాలు ఇవ్వాలన్నారు పెరుగుతున్న ధరల కు అ నుగుణంగా కార్మికుల జీతాలు పెంచాల న్నారు విధులు నిర్వహిస్తున్న సమయం లో ప్రమాదం జరిగి చనిపోయిన కార్మికుల కుటుంబా నికి రూ. 25 లక్షలు ఎక్స్గ్రే షియా ఇవ్వాలన్నారు. మరణించిన కార్మికులకు అంత్యక్రియల ఖర్చు రూ. 30 వే లు అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు. ఇల్లు నిర్మించుకోవడానికి ఇవ్వాలని కా ర్మికులకు పని ముట్లు, బట్టలు చెప్పులు, నూనె,కుట్టుకూలు ఇవ్వాలని అన్నారు. త ెలంగాణ రాష్ట్ర మున్సిపల్‌స్టాప్‌అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ హనుమ కొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి ఏల్పుల ధర్మరాజు, టీఎమ్ఆర్ పీఎస్ అధ్యక్షులు ఓట్ల బిక్షపతి మాట్లా డుతూ గ్రేటర్



వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ప్రైవేటు ఔట్సోర్సింగ్ వర్కర్స్ సు మారుగా 3,000 మంది పైగా పనిచేస్తున్నారని వీరికి సంబంధించిన అనేక సమ స్యలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని అనేకసార్లు కమిషనర్ కి అధికారులకు వినతులను ఇచ్చిన ప్పటికీ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టిం చుకోవడం లేదన్నారు.

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే కా ర్మికుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే రాబోయే కాలంలో కార్మికులందరినీ ఐక్యం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాకార్యక్రమం లో యూనియన్ కార్యదర్శి బొక్క ఏలియా, మున్నంగి రవి, ఎం ఎల్ల స్వామి, ఎస్.కె షమీం, బోట్ల యాదమ్మ రామ రాజు, దామోదరం, లక్ష్మీ, మంద చిన్న తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ 2025 డైరీ, క్యాలెండర్, ఆవిష్కరణ

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నెక్కొండ మండల శాఖ ఆధ్వ ర్యంలో 2025 డైరీ, క్యాలెండర్ ను నెక్కొండ మండల విద్యాశాఖ అధికారిని వి. రత్నమాల, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రంగారావు ఆధ్వర్యంలో టీఎస్ యుటి ఎఫ్ సభ్యులు, జిల్లా కార్యదర్శి పాక శ్రీనివాస్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రత్నామాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం ముందుగా డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించడం ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గత సంవత్సరం జీవో సంపుటిని ఈ సంఘం విడుదల చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు చద వాల్సిందిగా కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్య దర్శి పాక శ్రీనివాస్ మాట్లాడుతూ మన నిత్య జీవితంలో జరిగే ప్రతి సంఘటనను అద్దంలా ప్రతిబింబించడానికి రోజుమన దైనందిన కార్యక్రమాలను రాసు సుకోవడానికి డైరీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తూ ఈ రాష్ట్రంలో ఉపా ధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందని, సమస్యల సాధనలో వెనుకడుగు లేకుండా పనిచేస్తుందని తెలిపారు. ప్రస్తుతం కేజీబీవి, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండడం వల్ల చాలా సమస్యలు ఉత్పన్నమవుతు న్నాయన్నారు. వెంటనే వారి డిమాండ్లు పరిష్కరించి వారిని వెంటనే విధులలోకి తీసుకోవాలని ముఖ్యంగా కేజీబీవీ ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలు వెంటనే తీర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘురామయ్య, రమేష్, మండల కార్యదర్శి కతీ జుల్ కుబ్రా, ఐలయ్య కుమార్, లక్ష్మి పాల్గోన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలోని మాల్య తండ గ్రామంలో పాల్య రాజారాం, మరియు బానోతు సాలి అనారోగ్యంతో మరణించగా కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెలి దేవేందర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ బానోతు హము, వార్డు మెంబర్లు నరసింహ,ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య సోమ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య పంతులు, లాలు, ఈర్య తదితరులు పాల్గొన్నారు.

డీటీఫ్ డైరీలు, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

ఉపాధ్యాయులకు దిక్సూచిగా డైరీలు, క్యాలెండర్లు ఉపయోగపడతాయని ఎంఈఓ గాయపు లింగారెడ్డి అన్నారు. పర్వతగిరి జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాల ఆవరణలో శుక్రవారం భోజనం విరామం సమయంలో డిటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసులకు సంబంధించినటువంటి వాటిని వివరంగా డైరీ రూపంలో పొందుపరచడం జరిగింది అన్నారు. నూతనంగా ఉపాధ్యాయ వత్తిలోకి వచ్చిన వారితో పాటు ప్రతి ఉపాధ్యాయునికి జీవో ల పట్ల అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు అంకిత బావం తో పనిచేయాలాన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మహంకాళి రామస్వామి మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలనీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జెడ్పిహెచెస్ పాఠశాల పర్వతగిరి ప్రధాన ఉపాధ్యాయులు పాక రమేశబాబు, ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానాఉపాధ్యాయులు ఎ. వెంకటరమణారెడ్డి, మండల ప్రధానా కార్యదదర్శి బోలుగొడ్డు శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు పో శాలచంద్రశేర్, గాదే ఎల్లరాజు, గుగులోతు కిషన్, శ్రీధర్, శు భాషిణి, లలితదేవి, ప్రసాద్, నవీన్, రాజు, స్వామి, మొదలగువారు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా చేపట్టాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-పర్వతగిరి

నిరుపేద ప్రజలను అర్హులుగా గుర్తించి ఆవాసాలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీ డీవో శంకర్‌నాయక్ సూచి ంచారు. మండలంలోని చింత నెక్కొండలో జరుగుతున్న సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడారు. ఈసర్వేలో ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శి మామిడి సరిత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

